
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY 5



కృష్ణా జిల్లా వార్తలు

బుధవారం 3 సెప్టెంబరు 2025

రవాణశాఖలో వార్!

ఏఎంవీఐ వర్సెస్ ఎంవీఐ

ఉమ్మడి కృష్ణాజిల్లాలో నడుస్తోన్న వివాదం

- ఏఎంవీఐల విధుల్లో తలదూర్చుతున్న పలువురు ఎంవీఐలు
- లైసెన్స్‌ల మంజూరులో అవినీతికి పాల్పడుతున్న వైనం
- వీరికి అండగా నిలుస్తున్న కొందరు ఆర్‌జేటీసీ, జేటీసీలు
- కమిషనర్‌కు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్న ఏఎంవీఐలు



ఉమ్మడి కృష్ణాజిల్లాలోని రవాణాశాఖలోని ఏఎంవీఐ, ఎంవీఐ మధ్య కొన్నాళ్లుగా వివాదాలు జరుగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త విధానాలతో ఎంవీఐలకు పనిలేకుండా పోయింది. దీంతో అవినీతికి అలవాటు పడిన పలువురు ఎంవీఐలు ఏఎంవీఐ విధుల్లో తలదూర్చి లైసెన్స్‌ల మంజూరు తదితర వ్యవహారాల్లో అవినీతికి పాల్పడు తున్నారు. వీరిక్నీ కొందరు ఆర్‌జేటీసీ, జేటీసీలు అండగా నిలుస్తున్నారు. దీంతో ఎంవీఐల తీరుతో విసిగిపోయిన ఏఎంవీఐలు కమిషనర్‌కు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నారు.

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): రవాణా శాఖలో సీనియర్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు (ఎంవీఐ), సహాయ మోటార్ ఇన్‌స్పెక్టర్ల మధ్య వార్ నడుస్తోంది. ఏఎంవీఐల విధుల్లో పలువురు సీనియర్ ఎంవీఐలు తలదూర్చటమే దీనికి కారణంగా తెలుస్తోంది. రవాణా వ్యవస్థలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ల పాత్రను గణనీయంగా తగ్గించేందుకు కొద్ది కాలంగా కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న అనేక సంస్కరణల వల్ల ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఎంవీఐలు నిర్వహించాల్సిన విధులు చాలా వరకు తగ్గిపోయాయి. వాహనాల రిజిస్ట్రేషన్లు, వాహనాల బ్రేక్ వ్యవహారాలు, ఫిట్‌నెస్ టెస్టులు నిర్వహించటం, ఎన్‌ఫోర్స్‌మెంట్ చేయటం, రవాణా వాహనాల మీద కేసులు రాయటం, ఇచ్చిన టార్గెట్స్‌ను పూర్తి చేయటం ఎంవీఐలు ప్రధానంగా నిర్వహించేవారు. అలాగే గతంలో చెక్ పోస్టుల పరిధిలో కూడా విధులు నిర్వహించేవారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఆటోమేటిక్ టెస్టింగ్ సెంటర్స్ (ఏటీఎస్) పేరుతో ప్రైవేటు కేంద్రాల ద్వారా వాహన బ్రేక్, ఫిట్‌నెస్‌లు వంటి బాధ్యతలను ప్రైవేటు నిర్వాహకుల చేతుల్లో ఉన్న ఏటీఎస్ కేంద్రాలకు అప్పగించింది. దీంతో ఎంవీఐల ప్రధానమైన బాధ్యతలను మిగతా 6లో..

ఉన్నతాధికారుల అండ చూసుకుని..

సీనియర్ ఎంవీఐలు కొందరు తమ పైఅధికారులు అయిన ఆర్‌జేటీసీ, జేటీసీల అండ చూసుకుని ఏఎంవీఐల విధుల్లో తలదూర్చుతూ, విచ్చలవిడిగా అవినీతి కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. ఏఎంవీఐలు పైఅధికారులకు చెప్పుకుందామంటే వారంతా కూడా ఎంవీఐలకు మద్దతుగా ఉంటున్నారని తెలిసింది. ఈ వ్యవహారాలేవీ రవాణా శాఖ కమిషనర్‌కు తెలియకపోవటంతో ఏఎంవీఐలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానమైన బాధ్యతలు లేకపోయినప్పటికీ.. ఎన్‌ఫోర్స్‌మెంట్ చేసే అధికారం ఇప్పటికీ ఎంవీఐల చేతుల్లోనే ఉంది. వాహనాల తనిఖీలు ముమ్మరం చేస్తూ నిబంధనల ఉల్లంఘనలు జరిగితే జరిమానాలు వేయవచ్చు. ఈ పనిని ఎంవీఐలు పెద్దగా చేయటం లేదని విమర్శలు వస్తున్నాయి.

వాహన సదుపాయం లేక అవస్థలు

మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లకు వాహన సదుపాయం ఉంది. ఏఎంవీలకు మాత్రం కార్లు లేవు. ఇటీవల ఏఎంవీఐలు అంతా కలిసి ప్రభుత్వ స్థాయిలో ఓ ఉన్నతాధికారి దగ్గరకు వెళ్లి వాహన సదుపాయం కల్పించాల్సిందిగా కోరారు. చట్ట ప్రకారం మీకు వాహన సదుపాయం లేదని, అయినప్పటికీ రూ.20 లక్షలు ఇచ్చుకుంటే మీకు ఆ అవకాశాన్ని కల్పిస్తానని ఆఫర్ ఇచ్చినట్టు తెలుస్తోంది. దీంతో ఏఎంవీఐలు ఉలిక్కిపడి తిరుగుటపా కట్టారు. తమను రూ.20 లక్షలు లంచం డిమాండ్ చేసిన ప్రభుత్వ స్థాయి ఉన్నతాధికారి వ్యవహారంపై రవాణా శాఖ కమిషనర్‌కు ఫిర్యాదు చేయాలని భావించినా... ఆ తర్వాత వారు తమ నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నారు.



డోలు గణపతి

వినాయకుడి నవరాత్రులు జిల్లాలో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. గుడివాడ మెయిన్ రోడ్డులోని శ్రీవిఘ్నేశ్వరుని ఆలయంలో మంగళవారం డోలు వాయిస్తూ గణపతి దర్శనమిచ్చారు. దేవస్థానం కార్యనిర్వహణ అధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు, ధర్మకర్తల మండలి చైర్మన్ సాయన రాజేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ఏడో రోజు మేళతాళాలతో గణేశ్ నిమజ్జనాలు జరిపారు. -ఆంధ్రజ్యోతి, గుడివాడ

మత్తులోడు మ్యాడీ



తెలుగు రాష్ట్రాల్లో డ్రగ్ నెట్‌వర్క్

- మ్యాడీగా చెలామణి అవుతున్న నెల్లూరుకు చెందిన మధుసూదన్‌రెడ్డి
- పేరులో ఉన్న ఇంగ్లీష్ అక్షరాల్లో మొదటి రెండు, చివరి మూడు అక్షరాలతో 'మ్యాడీ'
- బెంగళూరులో ఉంటూ డ్రగ్ కార్యకలాపాలు
- మ్యాడీ కోసం పోలీసుల గాలింపు

(ఆంధ్రజ్యోతి - విజయవాడ): మ్యాడీ... వినడానికి ఈ పేరు చాలా స్టైల్‌గా ఉంది. పైగా విదేశాల్లో వాడుకలో ఉన్న పేరుగా అనిపిస్తుంది. వాస్తవానికి ఈ పేరు అచ్చుతెలుగుదే. మాదకద్రవ్యాల సరఫరా, విక్రయాల కోసం సృష్టించుకున్న పేరిది. ఈ మ్యాడీ ఎవరో కాదు వైజాగ్ ప్రేమికులకు ఎండీఎంఏ, ఎల్‌ఎస్‌డీని సమకూర్చిన మల్లె మధుసూదన్‌రెడ్డి. నెల్లూరు జిల్లాకు చెందిన మధుసూదన్‌రెడ్డి బెంగళూరులో ఉంటూ మాదకద్రవ్యాలను సరఫరా, విక్రయించడం చేస్తున్నాడు. వైజాగ్‌కు చెందిన అర్జా శ్రీవాత్సవ్, బొడ్డేపల్లి హవీల డిలైట్ డ్రగ్స్‌తో చిక్కడంతో మధుసూదన్‌రెడ్డి పేరు వెలుగులోకి వచ్చింది. మాచవరం పోలీసులు అతడి కోసం తీవ్రంగా గాలిస్తున్నారు. శ్రీవాత్సవ్, హవీల పోలీసులకు పట్టుబడిన తర్వాత మధుసూదన్‌రెడ్డి అజ్ఞాతంలోకి వెళ్లి పోయాడు. డ్రగ్స్ సరఫరాలో ఆరితేరిన అతడు అసలు పేరు తెలియకుండా జాగ్రత్తలు తీసుకున్నాడు. అందుకోసం అతడు ముద్దుగా ఒక పేరును సృష్టించుకున్నాడు. మధుసూదన్‌రెడ్డి పేరును ఇంగ్లీష్ రాస్తే వచ్చే మొదటి రెండు అక్షరాలు, చివరి మూడు అక్షరాలు కలిపి ఎంఏడీడీవై (మ్యాడీ) పేరును రూపొందించుకున్నాడు. డ్రగ్స్ కోసం సంప్రదింపులు చేసే వారందరికి ఇదే పేరును చెప్పేవాడు.

భారీగా 'తెలుగు' నెట్‌వర్క్

మధుసూదన్‌రెడ్డి రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న విద్యార్థులకు, యువకులకు ఎండీఎంఏ, ఎల్‌ఎస్‌డీ డ్రగ్స్‌ను భారీగానే సరఫరా చేసినట్టు తెలుస్తోంది. బెంగళూరులోనే ఈ డ్రగ్స్‌ను అందజేయడానికి 10-15 డ్రాపింగ్ పాయింట్లను ఏర్పాటు చేసుకున్నాడు. డ్రగ్స్ కోసం సంప్రదింపులు చేసిన వారందరిని బెంగళూరుకు పిలిపించుకుంటున్నాడు. పేమెంట్ యాప్‌ల ద్వారా డ్రగ్స్‌కు సంబంధించిన చెల్లింపులు పూర్తయిన తర్వాత మాత్రమే సరుకు ఉన్న డ్రాపింగ్ పాయింట్‌ను వాట్సాప్‌లో పంపుతాడు. ముఖ్యంగా నగరాల్లో ఉన్న యువతీ యువకులతో మ్యాడీకి సంబంధాలు ఉన్నట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. ఎండీఎంఏ, ఎల్‌ఎస్‌డీ విక్రయాలు సాగడానికి రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీగా నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకున్నట్టు తెలుస్తోంది. శ్రీవాత్సవ్, హవీల చిక్కిన తర్వాత పోలీసులు జోగా లోహిత్ యాదవ్‌కు సంకెళ్లు వేసిన మిగతా 6లో..

నత్త నడక!

సాగని ఈ-క్రాప్ నమోదు

జిల్లాలో 3.60 లక్షల ఎకరాల్లో పంటల సాగు

- ఇప్పటి వరకు పూర్తయ్యింది 1.30 లక్షల ఎకరాల్లో..
- 15న ముగియనున్న ఈ-క్రాప్ నమోదు గడువు
- ఎంత వరకు పూర్తవుతుందనే దానిపై సందిగ్ధం!



వరినాట్లు పూర్తి చేసిన పొలం

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం: జిల్లాలో ఈ-క్రాప్ నమోదు నత్తనడకన సాగుతోంది. జూలైలో ప్రారంభమైన ఈ ప్రక్రియను ఈ నెల 15వ తేదీలోగా పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అయితే ఈ ఏడాది జిల్లాలో ఇప్పటి వరకు వరి 3.35 లక్షల ఎకరాల్లో, ఉద్యాన పంటలు 25 వేల ఎకరాల్లో సాగు అయ్యాయి. వాతావరణం వ్యవసాయ పనులకు అనుకూలంగా మారడంతో వరినాట్లు జిల్లాలో దాదాపు పూర్తయ్యే దశలో ఉన్నాయి. సెప్టెంబరు రెండో వారంలో కాలువ శివారు ప్రాంతాల్లోనూ వరినాట్లు పూర్తవుతాయని అంచనాగా ఉంది. ఇటీవల గ్రామాల్లో పనిచేస్తున్న వ్యవసాయశాఖ అసిస్టెంట్ (వీఏఏ)లను ఐదేళ్లుగా ఒకే ప్రాంతంలో పనిచేస్తున్నారనే కారణంతో వారిని ఇతర మండలాల్లోని ఆర్‌ఎస్‌కేలకు బదిలీ చేశారు. ఆర్‌ఎస్‌కేలకు నూతనంగా వచ్చిన వీఏఏలకు ఆయా గ్రామాలపై అవగాహన రావడానికి కొంత సమయం పడుతుంది. దీంతో ఈ-క్రాప్ నమోదు, ఈకేవైసీ ప్రక్రియలను ఎప్పటికి పూర్తిచేస్తారనే అంశంపై సందిగ్ధం నెలకొంది. ఈ ఏడాది ఈ-క్రాప్ నమోదు చేసే సమయంలోనే రైతులతో ఈకేవైసీ కూడా చేయించాలనే నిబంధనను ప్రభుత్వం పెట్టింది.

షెడ్యూలు ఇలా

జూలై 20వ తేదీ నుంచి ఈ-క్రాప్ నమోదును ప్రారంభించారు. ఇప్పటివరకు కేవలం 1.30 లక్షల ఎకరాల్లోనే ఈ-క్రాప్ నమోదు చేశారు. ఈ నెల 15వ తేదీ నాటికి ఈ-క్రాప్ నమోదు ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంది. ఈ నెల 19వ తేదీ నుంచి 24వ తేదీ వరకు ఈ-క్రాప్ నమోదుకు సంబంధించిన జాబితాలను రైతు సేవా కేంద్రాలు, సచివాలయాల వద్ద నోటీస్ బోర్డుల్లో పెట్టాలి. ఈ జాబితాలపై గ్రామ సభలు నిర్వహించి రైతుల సమక్షంలో తనిఖీ పూర్తి చేయాలి. ఈ నెల 25వ తేదీ నుంచి 28వ తేదీ వరకు రైతుల నుంచి అభ్యంతరాలు స్వీకరించి, వాటిని పరిష్కరించాలి. 30వ తేదీన తుది జాబితాలను ప్రకటించాలి. ఇటువంటి పరిస్థితుల్లో ఈ నెల 15వ తేదీలోగా ఎంత మేర ఈ-క్రాప్ నమోదును పూర్తి చేస్తారనే అంశంపై సందిగ్ధం నెలకొంది.

అసైన్డ్, లంక భూముల్లోని పంటల సంగతేంటి?

తీర ప్రాంతంలోని బందరు, పెడన, కృత్తివెన్ను, కోడూరు, నాగాయలంక తదితర మండలాల్లో అసైన్డ్ భూముల్లోనూ రైతులు వరిసాగు చేస్తున్నారు. ఈ పంట వివరాలను ఈ-క్రాప్‌లో నమోదు చేస్తారా లేదా అనే అంశంపై అధికారులు స్పష్టత ఇవ్వడంలేదు. చల్లపల్లి, తోట్లవల్లూరు, ఘంటసాల, అవనిగడ్డ, పెనమలూరు, మోపిదేవి మండలాల్లోని లంక భూముల్లో చెరకు, కంద, పసుపు, కూరగాయలు, పూల తోటలను రైతులు సాగు చేశారు. లంక భూముల్లో సాగు చేసిన పంట వివరాలను ఏ ప్రాతిపదికన ఈ-క్రాప్‌లో నమోదు చేస్తారనే అంశంపై సందిగ్ధం నెలకొంది అధిక శాతం లంక భూములకు సర్వే నెంబర్లు ఉండవు. రెవెన్యూ రికార్డులలో చల్లపల్లి రాజా భూములు లేదా లంక ల్యాండ్స్ అని మాత్రమే నమోదై ఉంటుంది. లంక భూముల్లో సాగు చేసిన పంటలను ఈ-క్రాప్‌లో నమోదు చేసే అంశంపై కూటమి ప్రభుత్వం సముచిత నిర్ణయం తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

జియో రీఫెన్సింగ్ విధానం అమలు

ఈ సారి ఈ-క్రాప్ నమోదులో నూతన విధానాన్ని అమలు చేస్తున్నారు. జియో రీఫెన్సింగ్ విధానంలో రైతు సేవా కేంద్రాల్లో పనిచేసే గ్రామ వ్యవసాయశాఖ అసిస్టెంట్లు(వీఏఏ), వీఆర్వోలు పొలం వద్దకు వెళ్లి సంబంధిత భూమి సర్వే నెంబర్ల ఆధారంగా పంట వివరాలను ప్రభుత్వం ఇచ్చిన ప్రత్యేకపద్ధతిలో నమోదు చేయాలి. ఈ-క్రాప్ నమోదు చేసే సమయంలో రైతులు అందుబాటులో లేకున్నా.. పొలంలో వాస్తవంగా ఏయే రకాల వరివంగడాలు సాగు చేశారో నమోదు చేయాలి. భూమి యజమాని తన పొలాన్ని మిగతా 6లో..



లడ్డూల తయారీ లక్ష్యం 38 లక్షలు

దసరా ఉత్సవాల్లో సరఫరాకు ప్రణాళిక

- 3 తయారీ కేంద్రాల ద్వారా ఉత్పత్తి
- గతేడాది ఉత్సవాల్లో 28 లక్షల లడ్డూల విక్రయం
- ఈ దఫా 32 లక్షల విక్రయాలే లక్ష్యం
- 20 కౌంటర్లు ఏర్పాటు చేయాలని నిర్ణయం

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): ఇంద్రకీలాద్రిపై జరిగే దసరా ఉత్సవాలకు వచ్చే భక్తుల కోసం రికార్డు స్థాయిలో కనకదుర్గమ్మ లడ్డూ ప్రసాదాన్ని తయారు చేయించాలని దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం నిర్ణయించింది. గతేడాది ఉత్సవాలలో 28 లక్షల లడ్డూలను విక్రయించింది. దీన్ని దృష్టిలో మిగతా 6లో..

ఎదురు-చూపు!

2018-19లో నీరు-చెట్టు పథకం కింద పనులు

- రూ.8.68 లక్షలకు నిలిచి పోయిన బిల్లుల చెల్లింపు
- హైకోర్టును ఆశ్రయించిన నందివాడ 9వ నంబర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ
- బిల్లులు వెంటనే చెల్లించాలని 2022లో కోర్టు ఆదేశం
- నేటి వరకు పట్టించుకోని అధికారులు

జలవనరుల శాఖ డి.ఇ కార్యాలయం(ఫైల్)



గత టీడీపీ ప్రభుత్వంలో చేసిన నీరు-చెట్టు పథకం పనుల బిల్లుల కోసం నందివాడ 9వ నంబర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం నిలుపుదల చేసిన రూ.8.68 లక్షలు ఇప్పించాలని హైకోర్టును ఆశ్రయిస్తే, బిల్లులు వెంటనే చెల్లించాలని 2022లో ఆదేశాలు ఇచ్చినా నేటికీ అమలుకు నోచుకోలేదు. దీంతో అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఆంధ్రజ్యోతి - గుడివాడ: గత టీడీపీ ప్రభుత్వంలో 2018-19 మధ్య గుడివాడ డివిజన్‌లో నీరు-చెట్టు పథకం కింద రూ.8.68 లక్షల పనులను అప్పటి నందివాడ డీసీ-9 అధ్యక్షులు బొర్రా సత్యనారాయణ, ఉపాధ్యక్షులు యలమంచిలి సతీష్ చేపట్టారు. నందివాడ నుంచి రామాపురం వరకు జంగిల్ క్లియరెన్స్, దోసపాడు కాలువలో సరుగుడు బాదులు, తడికలు, మట్టిసంచులు పెట్టడం వంటి పనులను చేశారు. వీటికి సంబంధించి బిల్లులు ఇచ్చే సమయంలో ఎన్నికలు జరిగాయి. వైసీపీ అధికారంలోకి రాగానే నీరు-చెట్టు బిల్లుల చెల్లింపులను నిలుపుదల చేసింది. 2022లో మిగతా 6లో..

బ్యాంకు ఖాతాలో నగదు ఉన్నా చెల్లింపులు నిల్

కోర్టు తీర్పుతో రెండు పర్యాయాలుగా డీసీ-9కు చెందిన యాక్సిస్ బ్యాంకు ఖాతాలో నగదును రాష్ట్ర ప్రభుత్వం జమ చేసింది. కోర్టు తీర్పుకు తలొగ్గి అప్పటి వైసీపీ ప్రభుత్వం మొదటి పర్యాయం 2023, ఆగస్టు 28వ తేదీన రూ.94,925, 2024, ఫిబ్రవరి 23వ తేదీన రెండో పర్యాయం రూ.7,73,764 జమ చేసింది. అయితే రెండేళ్లుగా అధికారులు ఈ ఖాతాలోని నగదు తీసి ఇవ్వడానికి ముందుకు రావడంలేదు.

లోను పేరుతో రూ.2లక్షలకు టోకరా

8

స్వామిత్వ సర్వే సక్రమంగా నిర్వహించాలి


» కలెక్టర్ బాలాజీ

6

హరికృష్ణ సేవలు చిరస్మరణీయం

● జయంతి సభలో మంత్రి రవీంద్ర

6



నదిలోకి దూసుకుపోయిన లారీ

శిథిలమవుతున్న కాజ్ వే..!

ప్రమాదమని తెలిసినా తప్పని ప్రయాణం

నిత్యం వేలాది వాహనాలు ప్రయాణించే రాష్ట్ర రహదారి.. మునేరుకు వరద వస్తే చాలు.. కాజ్‌వేపై నీరు ప్రవహిస్తుంది. అదమరిస్తే.. ప్రవాహంలో వాహనాలు కొట్టుకుపోతున్నాయి. ప్రమాదమని తెలిసినా తప్పని ప్రయాణం. ఆరు దశాబ్దాల క్రితం చిల్లకల్లు-వైరా హైవేలో మునేటిపై నిర్మించిన కాజ్‌వే మునేటి వరదలకు పూర్తిగా శిథిలావస్థకు చేరింది. మునేరు ఉగ్రరూపం దాల్చిన సమయంలో రహదారిపై రోజుల తరబడి రాకపోకలు నిలిచిపోతున్నాయి. ఈ మధ్యకాలంలో ఈ మార్గంలో ట్రాఫిక్ విపరీతంగా పెరగడంతో ప్రజలు వ్యయ ప్రయాసలకు గురవుతున్నప్పటికీ పాలకుల్లో స్పందన లేదు.

- వరద నీటిపై ప్రమాదకర ప్రయాణం
- అదుపుతప్పుతున్నా కళ్లు తెరవని పాలకులు
- తెలుగు రాష్ట్రాల మధ్య రాకపోకలకు తీవ్ర అంతరాయం
- లింగాల కాజ్‌వే స్థానంలో కొత్త వంతెనకు మోక్షమెప్పుడో?

(ఆంధ్రజ్యోతి, కంచికచర్ల)

65వ నెంబరు జాతీయరహదారి నుంచి చిల్లకల్లు-వైరా (తెలంగాణా) స్టేట్‌హైవే మార్గంలో వత్సవాయి మండలం లింగాల వద్ద మునేటిపై 1965లో 800 మీటర్ల పొడవున కాజ్‌వే నిర్మించారు. కాజ్‌వేకు అడుగు భాగంలో వరద నీరు వెళ్లేలా 55 ఖానాలు ఏర్పాటు చేశారు. అయితే మునేరు 30 వేల క్యూసెక్కులకు మించి వస్తే కాజ్‌వేపైకి వరద చేరుతున్నది. వరద తగ్గేంత వరకు కాజ్‌వేపై రాకపోకలకు వీలుపడటం లేదు. తెలంగాణ రాష్ట్రం వరంగల్, ఖమ్మం జిల్లాల్లో విస్తారంగా వర్షాలు పడితే మునేరుకు వరద వస్తున్నది. రోజుల తరబడి కాజ్‌వే వరదలో మునిగిపోతుండటంతో స్టేట్‌హైవేలో రాకపోకలు బంద్ అవుతున్నాయి. దీంతో కార్లు, బస్సులు, ఇతర తేలికపాటి వాహనాలు పెనుగంచిప్రోలు, మక్కపేట మీదుగా వెళుతున్నాయి. చుట్టూ తిరిగి రావాల్సి వస్తుండటంతో ప్రజలు వ్యయ ప్రయాసలకు గురవుతున్నారు. భారీ వాహనాలు విజయవాడ మీదుగా వెళ్లాల్సి వస్తున్నది.

వరదలకు దెబ్బతిన్న కాజ్‌వే

ఆరు దశాబ్దాల క్రితం నిర్మించిన కాజ్‌వే భారీ వరదలకు పూర్తిగా దెబ్బతిన్నది. గత ఏడాది ఉధృతంగా 1.50 లక్షల క్యూసెక్కులకు పైగా వరద రావటంతో కాజ్‌వే పలు చోట్ల పూర్తిగా కోసుకుపోయింది. ఆర్ అండ్‌బీ అధికారులు తాత్కాలిక మరమ్మతులు చేస్తున్నారు. గతేడాది రూ. 20 లక్షలతో మరమ్మతులు చేశారు. ఈ ఏడాది రూ. 1.50 కోట్లతో మరమ్మతులు చేశారు. మళ్లీ వరద వస్తే పరిస్థితి షరా మామూలే అన్నట్టుగా తయారైంది.



శిథిలావస్థలో లింగాల కాజ్‌వే

కొత్త వంతెన నిర్మించండి..

కాజ్‌వే స్థానంలో మునేటిపై వంతెన నిర్మించాలన్న ప్రతిపాదన కార్యరూపం దాల్చటం లేదు. వంతెన నిర్మాణానికి సుమారు రూ. 150 కోట్లు అవసరమవుతాయని ఆర్‌అండ్‌బీ అధికారులు ప్రతిపాదించినా.. ఏళ్ల తరబడి ఈ ప్రతిపాదన కాగితాలకే పరిమితమైంది. జగ్గయ్యపేట ప్రాంతంలో సిమెంట్ కార్మాగారాలు, ఇతర పరిశ్రమలు ఎక్కువగా ఉండటంతో ఇటీవల కాలంలో ఈ మార్గంలో లారీలు, భారీ వాహనాల సంఖ్య బాగా పెరిగింది. జగ్గయ్యపేట, నందిగామ ప్రాంతాల నుంచి తెలంగాణా రాష్ట్రం ఖమ్మం వెళ్లేందుకు దగ్గరి మార్గం. ఎంతో ప్రాధాన్యత కలిగిన ఈ రహదారిపై లింగాల వద్ద వంతెన నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

వత్సవాయి : మునేరు కాజ్‌వేపై మంగళవారం ఉదయం అదుపుతప్పి బొగ్గు లారీ నదిలోకి వెళ్లిపోయింది. మణుగూరు నుంచి జగ్గయ్యపేట సమీపంలోని సిమెంట్ ఫ్యాక్టరీకి బొగ్గు లోడుతో వెళుతున్న లారీ లింగాల కాజ్‌వే వద్ద అదుపు తప్పి నదిలో పడింది. ప్రమాదంలో లారీ డ్రైవర్ త్రుటిలో తప్పించుకున్నాడు. కాజ్‌వేపై వెళుతున్న కొంతమంది డ్రైవర్‌ను రక్షించారు. ప్రమాద సమయంలో డ్రైవర్‌లో నిద్ర మత్తులో ఉన్నట్టు తెలుస్తున్నది.




రూ.1.50 కోట్లతో మరమ్మతులు చేసిన తర్వాత కాజ్‌వే



పరుగులు పెడుతున్న కృష్ణమ్మ

కొనసాగుతున్న వరద ఉధృతి..

జగ్గయ్యపేట రూరల్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): కురుస్తున్న వర్షాలకు తోడు పాలేరు, మునేటికి వస్తున్న వరదతో కృష్ణానదిలో వరద ఉధృతి కొనసాగుతోంది. ఎగువన పులిచింతల నుంచి 1.50 లక్షల క్యూసెక్కుల నీటిని కిందకు విడుదల చేయటంతో ముక్త్యాల, రావిరాల, వేదాద్రి వద్ద కృష్ణా-గుంటూరు తీరాలను తాకుతూ కృష్ణమ్మ పరుగులు పెడుతోంది. దీంతో ముక్త్యాల, రావిరాల వద్ద వినాయక నిమజ్జనాలను నిలిపి వేశారు. వేదాద్రికే విగ్రహాలను తరలిస్తున్నారు. వేదాద్రి వద్ద వినాయక నిమజ్జనాలకు పటిష్ఠ భద్రత కోసం పాటు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. కృష్ణానది వరద పోటు ఉండటంతో అప్రమత్తంగా ఉండాలని అధికారులు మైకు ద్వారా ప్రచారం చేస్తున్నారు.



వృథాగా పోతున్న నీరు.. రైతుల ఆందోళన

భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో చిల్లకల్లు ఊర చెరువుకు గండి పడి నీరు వృథాగా పోతున్నది. వరద తగ్గినా చెరువులో నీరు వృథాగా పోవటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇటీవల కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ఆదేశించినా ఇరిగేషన్ అధికారులు స్పందించకపోవటంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

క్వాంటం పెన్షన్ అందజేయాలి

» జిల్లా పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షుడు రామస్వామి



మాట్లాడుతున్న రామస్వామి

మచిలీపట్నం టౌన్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : గత వైసీపీ ప్రభుత్వం క్వాంటం పెన్షన్‌ను 75 ఏళ్లకు పెంచడం వల్ల తీవ్రంగా నష్టపోయామని, గతంలో ఉన్న 70 ఏళ్లు నిండిన పెన్షనర్లకు 10 శాతం అడిషనల్ క్వాంటం పెన్షన్‌ను ఇవ్వాలని జిల్లా పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షుడు జి.రామస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం పెన్షనర్ల హాలులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు చాలాకాలంగా విడుదల కావడం లేదన్నారు. హెల్త్‌కార్డులను కార్పొరేట్ ఆసుపత్రుల్లో అనుమతించడం లేదన్నారు. పీఆర్సీని ప్రకటించాలని, డీఏలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లా సంఘ కార్యదర్శి ఏవీ ప్రసాదరావు తదితరులు మాట్లాడారు.

అక్రమంగా చేపల చెరువు వేలం!

కోకిలంపాడు(తిరువూరు)సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : కోకిలంపాడు గ్రామంలో పెద్దల ముసుగులో నిబంధనలకు విరుద్ధంగా చేపల చెరువుల వేలంను మంగళవారం నిర్వహించారు. గ్రామంలోని రెండు చెరువుల్లో చేపలు పట్టుకునేందుకు మొత్తం రూ. 9.60 లక్షలకు పాట నిర్వహించినట్టు సమాచారం. గ్రామంలోని రెండు చెరువుల్లో రెండేళ్ల కాలానికి తాళ్లచెరువు రూ.6.30లక్షలు, కొత్తచెరువు రూ.3.30 లక్షలకు ప్రైవేటు వ్యక్తులు పాడుకున్నట్టు తెలిసింది. నిబంధనల ప్రకారం పంచాయతీ చెరువుల్లో చేపలు పెంచుకునేందుకు, పట్టుకునేందుకు, డీఎల్‌పీవో వేలం నోటిఫికేషన్ జారీ చేయాల్సి ఉంది. ఫిషరీష్ లేదా పీడబ్ల్యూడీ శాఖ సమక్షంలో బహిరంగ వేలం నిర్వహించాల్సి ఉండగా, కోకిలంపాడులో అధికారులకు తెలియకుండా గ్రామానికి చెందిన కొందరు పెద్దల ముసుగులో వేలం నిర్వహించడం గమనార్హం. సదరు నగదు వారి జేబుల్లోకి వెళుతున్నట్టు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై ఎంపీడీవో రవిబాబును వివరణ కోరగా, చేపల చెరువుల వేలం విషయం తమ దృష్టికి రాలేదని, విచారించి తగు చర్యలు తీసుకుంటామన్నారు.



వేలం వద్ద గ్రామస్థులు

డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన

మచిలీపట్నం టౌన్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : కృష్ణాజిల్లాలో డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్లను మంగళవారం మూడో విడత డీఈవో పీవీజే రామారావు ఆధ్వర్యంలో పరిశీలించారు. నోబుల్ కళాశాలలో రెండురోజుల పాటు సర్టిఫికెట్లను పరిశీలించగా, డీఈవో కార్యాలయంలో మరోరోజు సర్టిఫికెట్లు పరిశీలించారు. మూడోవిడతగా 34 మంది సర్టిఫికెట్లు పరిశీలించారు. వీరిలో ఆరుగురు దివ్యాంగులు కావడంతో వారి సర్టిఫికెట్లను గుంటూరు, మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రులకు పంపారు. కొందరు టీచర్లు స్కూల్ అసిస్టెంట్, ఎస్‌జీటీ పోస్టులకు ఎంపికయ్యారు. ఇలా రెండు పోస్టులకు ఎంపికైన అభ్యర్థులు ఎస్‌జీటీ పోస్టులు వదులుకున్నారు.

స్వామిత్వ సర్వే సక్రమంగా నిర్వహించాలి

» రెవెన్యూ, పంచాయతీ సిబ్బందికి శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ బాలాజీ



స్వామిత్వ సర్వే శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

మచిలీపట్నం,సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : స్వామిత్వ సర్వేను ఖచ్చితత్వంతో పూర్తిచేయాలని కృష్ణా కలెక్టర్ బాలాజీ అన్నారు. మచిలీపట్నంలోని రెవెన్యూ కళ్యాణమండపంలో స్వామిత్వ సర్వేపై డివిజన్ పరిధిలోని రెవెన్యూ, పంచాయతీరాజ్, సర్వేయర్లు, సచివాలయ సిబ్బందికి మంగళవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బ్రిటీష్ పరిపాలనా కాలంలో సాగులో ఉన్న పంటభూములకు సంబంధించి సర్వే మాత్రమే జరిగిందన్నారు. ఇప్పటివరకు గ్రామాల్లోని గృహాలు, ప్రజలు నివాసం ఉండే గ్రామకంఠం భూములకు సంబంధించిన సర్వే ఇంతవరకు జరగలేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంగా గ్రామకంఠం భూములను కూడా సర్వేచేయాలని నిర్ణయించాయన్నారు. పూర్తిస్థాయి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఈ సర్వేచేయడం జరుగుతుందని, ఈ సర్వే రికార్డులు శాశ్వతమని, భవిష్యత్‌లో ఎలాంటి భూవివాదాలకు తావుండదన్నారు. వివరాలు నమోదుచేసే సమయంలో ఎలాంటి తప్పులు దొర్లకుండా ఉండేందుకు ఈ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని అన్నారు. ఎంపీడీవోలు వారంలో రెండుసార్లు సర్వే జరుగుతున్న తీరుపై క్షేత్రస్థాయి సిబ్బందితో సమావేశాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ఫర్హీన్‌జాహిద్, జడ్పీ సీఈవో కన్నమనాయుడు, డీపీవో జె.అరుణ, డీఎల్‌డీవోలు, డీఎల్‌పీవోలు, వీఆర్వోలు,సర్వేయర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీలకు డీఈవో అభినందన

మచిలీపట్నం టౌన్ : కృష్ణాజిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నూతన కార్యదర్శులను మంగళవారం డీఈవో రామారావు అభినందించారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు, యోగాపై శిక్షణ ఇవ్వాలన్నారు. జిల్లా విద్యార్థులు రాష్ట్ర, జాతీయస్థాయిలో విజేతలుగా నిలిపేందుకు నూతన కార్యదర్శులు మార్గదర్శకత్వం వహించాలన్నారు. పెదఅవుటపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల పీడీ రాంబాబు, గూడూరు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల పీడీ అరుణలు ఎన్నికయ్యారు.



పెద అవుటపల్లి జిల్లాపరిషత్ హైస్కూల్ పిడి రాంబాబు, గూడూరు పీడీ అరుణను అభినందిస్తున్న డీఈవో రామారావు



హరికృష్ణకు నివాళులర్పిస్తున్న కుమార్తె సుహాసిని, సోదరుడు రామకృష్ణ తదితరులు

హరికృష్ణ సేవలు చిరస్మరణీయం

» జయంతి సభలో మంత్రి రవీంద్ర



సభలో మాట్లాడుతున్న మంత్రి రవీంద్ర, పక్కన ఎమ్మెల్యేలు యార్లగడ్డ, వెనిగండ్ల

పామర్రు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : టీడీపీ వ్యవస్థాపకుడు దివంగత ఎన్టీఆర్ ప్రచార చైతన్య రథసారథి, దివంగత మంత్రి, రాజ్యసభసభ్యుడు నందమూరి హరికృష్ణ సేవలు తెలుగు ప్రజలకు చిరస్మరణీయమని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మండల పరిధిలోని ఎన్టీఆర్ స్వగ్రామమైన నిమ్మకూరులో మంగళవారం నిర్వహించిన హరికృష్ణ 69వ జయంతి సభలో ఆయన తనయురాలు సుహాసిని, సోదరుడు రామకృష్ణలతోపాటు మంత్రి రవీంద్ర ఎమ్మెల్యేలు వర్ల కుమార్‌రాజా, వెనిగండ్లరాము, యార్లగడ్డ వెంకట్రావు, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్లనారాయణలు ముఖ్యఅతిథులు హాజరయ్యారు. ఈ సందర్భంగా హరికృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎన్టీఆర్ ట్రస్ట్, కొప్పర్ల లక్ష్మి ఛారిటబుల్ ట్రస్టు, లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా రక్తదాన, వైద్య శిబిరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజా ప్రతినిధిగా, నటుడిగా హరికృష్ణ ప్రజల్లో తనకంటూ ఓ గుర్తింపు సంపాదించుకున్నారన్నారు. ప్రజలకు, అభిమానులకు, పార్టీకి ఆయన అందించిన సేవలు నిరుపమానమన్నారు. తొలుత గ్రామంలో ఎన్టీఆర్ బసవతారకం దంపతుల విగ్రహాలకు నివాళులర్పించి ప్రత్యేక పూజలు జరిపించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్‌చంద్ర, గౌడకార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి, సర్పంచ్ పడమటిశ్రీనివాసరావు, పార్టీనేతలు తదితరులు పాల్గొన్నారు.

ఎదురుచూపు!

(5వ పేజీ తరువాయి)

నీరు-చెట్టు పథకం కింద పనులు చేపట్టిన నీటి సంఘాలు హైకోర్టును ఆశ్రయించాయి. హైకోర్టు వెంటనే బిల్లులను చెల్లించాలని ఆదేశాలు జారీ చేసింది. 2022లో నీటి సంఘాల పాలకవర్గం గడువు ముగిసింది. ఆనాటి నుంచి జలవనరుల శాఖ అధికారుల చుట్టూ నీటి సంఘాల మాజీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు తిరుగుతూనే ఉన్నారు.

నిర్లక్ష్యంగా అధికారులు

పాత పాలకవర్గం గడువు ముగియడంతో బ్యాంకు ఖాతాల తాలుకు చెక్కులను జలవనరుల శాఖ అధికారులకు అప్పగించారు. మూడేళ్లగా పాలకవర్గాలు లేకపోవడంతో ఖాతాలు ఫ్రీజ్ అయ్యాయి. కొత్త పాలకవర్గం వచ్చి ఆరు నెలలు గడుస్తున్నా వారి పేరున బ్యాంకు ఖాతాలను తెరిచిన దాఖలాలు లేవు. ఒకే నీటి సంఘం పేరు మీద రెండు బ్యాంకు ఖాతాలు ఉండటం కుదరదు. తప్పనిసరిగా పాత ఖాతాలను మూసివేయాల్సిఉంది. ఈ క్రమంలో బ్యాంకులో జమ అయిన నగదును జలవనరుల శాఖ అధికారులు సంబంధిత నీటి సంఘాలకు చెక్కు రూపేణ చెల్లించాల్సి ఉంది. వైసీపీ ప్రభుత్వం హయాంలో ఒక ఏడాది, కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది గడుస్తున్న నగదు చెల్లింపులకు జలవనరుల శాఖ అధికారులు ముందుకు రావడం లేదు.

అప్పులు చేసి మరీ పనులు చేపట్టాం

- బొర్రా సత్యనారాయణ, యలమంచిలి సతీష్, డీసీ-9 మాజీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు

2018-19 కాలంలో నీరు-చెట్టు పథకం కింద రూ.8,68,689 పనులు చేశాం. వీటికి సంబంధించిన బిల్లులు గత వైసీపీ ప్రభుత్వంలో ఇవ్వలేదు. కూటమి ప్రభుత్వం వచ్చి సంవత్సరం అయినా మంజూరు కాలేదు. కోర్టు ఆదేశాలను కూడా అధికారులు లెక్క చేయడం లేదు. అప్పులు చేసి మరీ పనులు చేపట్టాం. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పందించి మాకు న్యాయం చేయలి.

నున్న-గుడివాడ విద్యుత్‌లైన్ ఆధునికీకరణ పనులు

మచిలీపట్నం, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : ఏపీ ట్రాన్స్‌కో 220 కేవీ నున్న-గుడివాడ ట్రాన్స్‌మిషన్ విద్యుత్‌లైన్ ఆధునీకరణ పనులను ఈనెల 3నుంచి 30వరకు ఉదయం 7గంటలనుంచి సాయంత్రం 6గంటలవరకు చేయనున్నట్టు విద్యుత్‌శాఖ ఈఈ ఎస్.కోటేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామని ఆయన తెలిపారు. అత్యవసర స్థితిలో గుడివాడ 220కేవీ, పామర్రు, మచిలీపట్నం, అవనిగడ్డ, చిగురుకోటలలోని 132కేవీ సబ్‌స్టేషన్‌ల పరిధిలో కొంతమేర విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడే అవకాశం ఉంటుందన్నారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.



మంటల్లో కాలిపోతున్న టిప్పర్

టిప్పర్ బోల్తా మంటల్లో దగ్ధం.. డ్రైవర్ క్షేమం

జి.కొండూరు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : గంగినేనిపాలెం రైల్వే లైన్‌కు కంకర అన్‌లోడ్ చేసేందుకు వెళుతున్న ఎస్‌ఈపీఎల్‌కు చెందిన టిప్పర్ అదుపు తప్పి బోల్తాపడి మంటల్లో దగ్ధమైంది. మంగళవారం సాయంత్రం ఈ ఘటన జి.కొండూరు - గంగినేనిపాలెం గ్రామాల మధ్య మునగపాడు వద్ద జరిగింది. అతి వేగంగా వెళుతు అదుపు తప్పిన టిప్పర్ కింద పడగానే మంటలు అంటుకున్నాయి. డ్రైవర్ ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. సమాచారం తెలుసుకున్న ఎస్‌ఐ కె.సతీష్‌కుమార్ ఘటనా స్థలానికి చేరుకొని ఫైర్ ఇంజన్‌తో మంటలను అదుపు చేయించారు.

రవాణశాఖలో వార్!

(5వ పేజీ తరువాయి)

వారు నిర్వర్తించనవసరం లేకుండా పోయింది. దీంతో పాటు అంతే ప్రధానమైన వాహన రిజిస్ట్రేషన్లను కూడా అంతకు ముందే వాహన షోరూమ్‌లకు అప్పగించటం జరిగింది. టెంపరరీ రిజిస్ట్రేషన్, పర్మినెంట్ రిజిస్ట్రేషన్, నెంబర్ ప్లేట్ రిజిస్ట్రేషన్ వంటివి అక్కడే జరిగిపోతున్నాయి. అలాగే చెక్‌పోస్టులను కూడా కేంద్రం రద్దు చేసింది. దీంతో గతంలో మాదిరిగా మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు సింహభాగం ప్రధానమైన విధులను నిర్వహించలేని పరిస్థితి నెలకొంది. ఈ రకమైన విధులు గతంలో కొందరు అవినీతి ఎంవీఐలకు కాసులు కురిపించేవి. ఇప్పుడా పరిస్థితి లేదు. దీంతో అవినీతి రుచి మరిగిన ఉమ్మడి కృష్ణాజిల్లాలోని పలువురు సీనియర్ ఎంవీఐలు.. తమ కింద కేటగిరీ అయిన అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్స్ (ఏఎంవీఐ) విధుల్లో తలదూర్చుతున్నారు. ఏఎంవీఐల ప్రధానమైన విధుల విషయానికి వస్తే .. రిజిస్ట్రేషన్ల రెన్యువల్స్, లెర్నర్ లైసెన్స్‌లు, ఫ్రెష్ లైసెన్స్‌ల వంటి బాధ్యతలను నిర్వహిస్తుంటారు. అయితే అధికారం ఉందన్న కారణంగా అవినీతికి అలవాటుపడిన సీనియర్ ఎంవీఐలు కొందరు ఏఎంవీఐల బాధ్యతలను లాగేసుకుంటున్నారు. కాసులను పిండుకునే కార్యక్రమాలకు తెర తీస్తున్నారు. ఎన్టీఆర్, కృష్ణా జిల్లాలో ఉన్న సీనియర్ ఎంవీఐలలో ఎక్కువ మంది ప్రస్తుతం ఇదే పని చేస్తున్నారు. దీంతో సీనియర్ ఎంవీఐలు, ఏఎంవీఐల మధ్య యుద్ధ జరుగుతోంది. ఉన్నతాధికారుల స్థాయిలో పంచాయితీలు నడుస్తున్నాయి.

'మత్తు'లోడు 'మ్యాడీ'

(5వ పేజీ తరువాయి)

విషయం తెలిసిందే. అతడిని అదుపులోకి తీసుకున్న తర్వాత స్వరూపరాజు పేరు వెలుగులోకి వచ్చింది. ఇప్పటికే స్వరూపరాజు అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. అతడే కాకుండా లోహిత్‌తో చాటింగ్, వాట్సాప్ కాల్స్ చేసిన వారు ఇప్పుడు తలోదిక్కుకు పారిపోతున్నారు. ఈ డ్రగ్స్ సరఫరాలో మధుసూదన్‌రెడ్డి ఒక్కడే పాత్ర పోషించాడా, అతడి వెనుక ఇంకెవరైనా ఉన్నారా అన్న కోణంలో పోలీసులు కూపీ లాగుతున్నారు. మ్యాడీగా చలామణి అవుతున్న మధుసూదన్‌రెడ్డిని పట్టుకోవడానికి పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతోపాటు ప్రస్తుతం రిమాండ్‌లో ఉన్న శ్రీవాత్సవ్, హవీల, లోహిత్‌ను కస్టడీలోకి తీసుకుని విచారించాలన్న యోచనలో పోలీసులు ఉన్నారు.

లడ్డూల తయారీ లక్ష్యం 38 లక్షలు

(5వ పేజీ తరువాయి)

పెట్టుకుని ఈ ఏడాది 38 లక్షల లడ్డూలను తయారు చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. వీటిలో 32 లక్షల లడ్డూలను విక్రయించగలమని దేవస్థానం అధికారులు అంచనా వేస్తున్నారు. భారీ సంఖ్యలో లడ్డూల తయారీ కోసం ఈ దఫా మూడు తయారీ కేంద్రాలను ఎంచుకుంది. గతంలో తయారు చేసిన బుద్దా వారి మండపం, శృంగేరి షెడ్, నూతన ప్రసాద పోటు భవనాలలో లడ్డూ తయారీ చేపట్టాలని నిర్ణయించింది. బుద్దావారి మండపంలో 3,500 కళాయిల ద్వారా 20,02,200 లడ్డూలను తయారు చేయాలని, శృంగేరి షెడ్‌లోని లడ్డూ పోటులో 1,100 కళాయిల ద్వారా 6,20,400 లడ్డూలు తయారు చేయాలని, నూతన ప్రసాదం పోటు భవనంలో 2,200 కళాయిల ద్వారా 12,40,800 లడ్డూలు తయారు చేయాలని నిర్ణయించారు. తయారు చేసిన లడ్డూలను మొత్తం 20 కౌంటర్ల ద్వారా విక్రయించాలని భావిస్తున్నారు. కొండ దిగువున కనకదుర్గానగర్‌లో అత్యధికంగా 11 లడ్డూ కౌంటర్లను ఏర్పాటు చేయనున్నారు. ఇవి కాకుండా రైల్వేస్టేషన్‌లో, ఇంద్రకీలాద్రిపై ఓం టర్నింగ్ దగ్గర, భవానీఘాట్ దగ్గర, బస్‌స్టేషన్ (పీఎన్‌బీఎస్)లో, వీఐపీల కోసం కలెక్టరేట్‌లో, స్టేట్ గెస్ట్‌హౌస్‌లో, మోడల్ గెస్ట్‌హౌస్‌లో, వీఎంసీ ఆఫీసు ఆవరణలో, జమ్మిదొడ్డి దగ్గర ఒక్కొక్కటి చొప్పున లడ్డూ విక్రయ కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నారు. విడిగా ఇవ్వటంతో పాటు బాక్సుల్లో ఆరు లడ్డూలు లభించేలా అందుబాటులోకి తీసుకువస్తున్నారు.

నత్త నడక!

(5వ పేజీ తరువాయి)

కౌలుకు ఇస్తే సాగు చేసే కౌలు రైతుల పేరుతోనే ఈ-క్రాప్‌లో వివరాలు నమోదు చేయాల్సి ఉంది. జిల్లాలో కౌలు రైతు గుర్తింపు కార్డులను 57వేల మందికి మాత్రమే ఇచ్చారు. వారి పేరున ఈ-క్రాప్‌లో పంట వివరాలు ఎంతమేరకు నమోదు చేస్తారనేది ప్రశ్నార్థకంగా మారింది. భూమి సాగుచేస్తున్న వారి పేరు, భూమి సర్వే నెంబరు, రైతుల బ్యాంకు ఖాతాల నెంబర్లను ఈ-క్రాప్ యాప్‌లో నమోదు చేయాల్సి ఉంది. గతంలో పొలం వద్దకు వెళ్లకుండానే ఈ-క్రాప్ వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసేవారు. దీంతో రైతులు పంటను విక్రయించే సమయంలో, ప్రకృతి విపత్తులు సంభవించిన సమయంలో పంటను నష్టపోతే పరిహారం, పంట బీమా పొందేందుకు దరఖాస్తు చేసుకునే సమయంలో పలు ఇబ్బందులు పడ్డారు. దీంతో ఈ ఏడాది ఈ-క్రాప్‌లో పంట వివరాలు నమోదు చేయాలంటే గ్రామ వ్యవసాయశాఖ అసిస్టెంట్లు, వీఆర్వోలు ఖచ్చితంగా పొలం వద్దకు వెళ్లాలనే నిబంధన విధించారు. కొన్ని గ్రామాల్లో వ్యవసాయశాఖ అసిస్టెంట్‌లు లేరనే కారణంతో ఇన్‌చార్జిలను నియమించి ఈక్రాప్ నమోదును ఆలస్యంగా ప్రారంభించారు.

డీఎస్సీ తరువాతే పోలీసు నియామకాలు చేపట్టాలి

» ఏపీ నిరుద్యోగ జేఏసీ అధ్యక్షుడు హేమంత్‌కుమార్



శ్రీనివాసరావుకు వినతి పత్రం ఇస్తున్న ఏపీ నిరుద్యోగ జేఏసీ

వన్‌టౌన్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : డీఎస్సీ నియామకాలు పూర్తి అయిన తరువాతనే పోలీసు ఉద్యోగాల నియామకాలు చేపట్టాలని ఏపీ నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సమయం హేమంత్ కుమార్ మంగళవారం టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డీఎస్సీ ఉద్యోగంతో పాటు పోలీసు అర్హత సాధించిన అభ్యర్థుల నుంచి ఏపీఎస్‌ఎల్‌ఆర్‌పి అయిష్ట లేఖ తీసుకోగలిగితే మిగతా అభ్యర్థులకు మిగిలిన ఉద్యోగాలను కేటాయించే అవకాశం ఉంటుందన్నారు. అవిధంగా జరగకపోతే ఉద్యోగాలు, తదుపరి నియామకాలకోసం బ్యాక్‌లాగ్‌గా నిలిచిపోతాయని చెప్పారు. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి వివక్ష వల్ల కానిస్టేబుల్, ఒక డీఎస్సీ ఉద్యోగం కాని నియామకం జరగలేదన్నారు. ఈ కారణంగా ఐదు సంవత్సరాల పాటు అభ్యర్థులు కోచింగ్ సెంటర్‌లలో లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి విసిగి వేసారిపోయారని, వయోపరిమితి కూడా దాటిపోయిందని తెలిపారు. జనరల్ కానిస్టేబుల్ ఉద్యోగ వయోపరిమితి 24 సంవత్సరాలు మాత్రమేనన్నది గమనించాలన్నారు. ఉద్యోగం సాధించిన కానిస్టేబుల్ అభ్యర్థులు తెలంగాణ తరహాలో స్టైపండ్ పెంచే విధంగా కృషి చేయాలన్నారు. రాష్ట్ర విభజన సమయంలో రాష్ట్ర ప్రధాన కేంద్ర కేడర్‌గా తెలంగాణలో ఉండిపోయిన ఉద్యోగులను ఏపీకి రప్పించాలన్నారు. పల్లా శ్రీనివాస్ వీటి పై స్పందిస్తూ తాను ప్రభుత్వ పెద్దలతో, అధికారులతో చర్చించి న్యాయం జరిగేలా చూస్తానని తెలిపారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	127, 136, 147
చికెన్ విత్ స్కిన్	240
చికెన్ స్కిన్‌లెస్	250



నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 570

ఫోర్టిఫైడ్ రైస్‌పై అవగాహన అవసరం

హనుమాన్‌జంక్షన్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): పేదలకు ఉచితంగా అందిస్తున్న అత్యంత విలువైన పోషకాలు ఉన్న ఫోర్టిఫైడ్ రైస్‌తో కూడిన రేషన్ బియ్యంను అపోహలకు తావులేకుండా సద్వినియోగం చేసుకోవాలని భారత ఆహార సంస్థ హనుమాన్‌జంక్షన్ గిడ్డంగి మేనేజర్ డాక్టర్ పీవీ మల్లికార్జునరావు తెలిపారు. మంగళవారం బాపులపాడు పంచాయతీ కార్యాలయంలో ఎఫ్‌సీఐ ఆధ్వర్యంలో ఫోర్టిఫైడ్‌రైస్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పేద ప్రజలకు బలవర్ధకమైన ఆహారం అందించాలనే లక్ష్యంతో రేషన్ బియ్యంలో క్వింటాకు కిలో చొప్పున పోర్టిఫైడ్ రైస్‌ను కలిపి ఇవ్వడం జరుగుతుందన్నారు. అవగాహన లేక కొంత మంది వాటిని పారబోస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు జింకా నలగామ రాజు, ఎఫ్‌సీఐ సిబ్బంది మల్లికార్జునరెడ్డి, గౌరీశంకర్, వంశీకృష్ణ, వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

కానూరు అర్బన్ పీహెచ్‌సీ
నిర్మాణానికి రూ. కోటి మంజూరు

పెనమలూరు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): తాడిగడప మునిసిపాలిటీలోని కానూరులో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటరు నిర్మాణానికి ప్రభుత్వం కోటి రూపాయలు మంజూరు చేసింది. టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత రాష్ట్రంలో అవసరమయిన కొన్ని ప్రాంతాల్లో అర్బన్ హెల్త్ సెంటర్ల ఏర్పాటు చేయాలన్న ప్రయత్నంలో భాగంగా రాష్ట్రం మొత్తం మీద 30సెంటర్ల ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. 30సెంటర్లకు 30కోట్ల 15వ ఆర్థికసంఘం నిధులను వెచ్చించడానికి పరిపాలనా అనుమతులను వైద్య ఆరోగ్యశాఖకు మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ గత నెలలోనే మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ తెలిపారు.

ఘనంగా హరిద్ర గణపతి హోమం

హనుమాన్‌జంక్షన్, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): స్థానిక నూజివీడు రోడ్డులోని లక్ష్మీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో భాద్రపద మాసం పురస్కరించుకొని మంగళవారం హరిద్ర గణపతి వ్రత సహిత లక్ష్మీగణపతి హోమం ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని వ్రతం, హోమాన్ని ఆచరించారు. ఆలయ అర్చకులు చక్రావధానుల సీతారామాచార్యులు వ్రతం నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

గర్భిణులు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి

గన్నవరం, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : గర్భిణులు పౌష్టికాహారాన్ని తీసుకోవటం వల్ల ఆరోగ్యవంతమైన పిల్లలు పుడతారని ఐసీడీఎస్ సీడీపీవో జి.మంగమ్మ అన్నారు. మండలంలోని ముస్తాబాదలో అంగన్‌వాడీ కేంద్రాలను మంగళవారం సందర్శించి గర్భిణులకు పౌష్టిహాకారంపై అవగాహన కల్పించారు. సూపర్‌వైజర్ సీహెచ్‌వి నాగపద్మావతి, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

గన్నవరం, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను బుధవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకూ నిలిపివేస్తున్నట్లు ఏఈ వెంకటరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రెవెన్యూ కార్యాలయం, సొసైటీ పేట, గాంధీబొమ్మ సెంటర్, గౌడపేట, ప్రభుత్వ ఆస్పత్రి, వీనస్ బజార్, శాంతి థియేటర్, పాత టీడీపీ కార్యాలయ ప్రాంతాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకు సరఫరాను నిలిపివేస్తున్నామని తెలిపారు.

పురస్కార గ్రహీతలకు సత్కారం

పెనమలూరు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): గుంటూరు సదరన్ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పురస్కారాలు అందుకున్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ పురస్కారాలు అందజేశారు. పోరంకి విజ్ఞాన్ భారత్ ఉపాధ్యాయులు మస్తాన్‌బీ, సునీత, రాధిక, శేషమ్మలను పాఠశాల డైరెక్టర్ డాక్టర్ కేఆర్ శేషాద్రిరావు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కే లక్ష్మీదేవి, వి రాము, రత్నకుమారి, శైలజ తదితరులు పాల్గొన్నారు.



కాకాని పార్కు సెంటర్ గణేశ్ మండపంలో శ్రీనివాస కల్యాణం

గణనాథుడికి ప్రత్యేక పూజలు

హనుమాన్‌జంక్షన్, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): స్థానిక పోలీస్ సర్కిల్ కార్యాలయం రోడ్డులో టీడీపీ నేత వీరమాచనేని బుజ్జి ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవ పందిరిలో వినాయకుడికి మంగళవారం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సోదరుడు సతీష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. క్రమం తప్పకుండా భక్తిశ్రద్ధలతో గణేష్ ఉత్సవాలు నిర్వహిస్తున్న బుజ్జిని సతీష్ అభినందించారు. పూజలు అనంతరం సతీష్‌ను బుజ్జి సత్కరించి తీర్థ ప్రసాదాలు అంజేశారు. కార్యక్రమంలో స్థానిక టీడీపీ నేతలు వీరమాచనేని సత్యప్రసాద్, అట్లూరి శ్రీనివాసరావు, కడగల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఉయ్యూరు: ఉయ్యూరులో వినాయక చవితి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. చింతలతోటలో గణేశ్ కమిటీ ఆధ్వర్యంలో మ్యాజిక్‌షో, బస్‌స్టాండ్ సెంటర్‌లో కమిటీ ఆధ్వర్యంలో సాంఘిక నాటకం నిర్వహించారు. సుందరమ్మపేటలో ఏర్పాటు చేసిన అన్నసమారాధన మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్ ప్రారంభించారు.

నేత్రపర్వంగా శ్రీనివాస కల్యాణం

ఉయ్యూరు కాకాని నగర్ సెంటర్ వినాయక చవితి మహోత్సవ మండపంలో శ్రీనివాస కల్యాణం నేత్రపర్వంగా నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు రామసత్యకిషోర్, శ్రీనివాసరావు ఆధ్వర్యంలో లోక కళ్యాణార్థం నిర్వహించిన శ్రీనివాస కల్యాణ మహోత్సవం తిలకించేందుకు మహిళలు, దంపతులు తరలివచ్చారు.

వణుకుతున్న జనం!

- పిల్ల కాలువలా వణుకూరు- మద్దూరు రోడ్డు
- పట్టించుకోని అధికారులు.. ప్రజాప్రతినిధులు

(కంకిపాడు - ఆంధ్రజ్యోతి)

పెనమలూరు మండలంలోని గోసాల నుంచి వణుకూరు మీదుగా మద్దూరు వేళ్లే రోడ్డు పిల్ల కాలువలా మారింది. ఈ మూడు గ్రామాల ప్రజలు ఈ రహదారిపై రాకపోకలు సాగించాలంటే వణికిపోతున్నారు. వైసీపీ పాలనలో రోడ్ల అభివృద్ధిపై నిర్లక్ష్యం వహించడంతో ఈ రోడ్డు పరిస్థితి నానాటికి అధ్వానంగా మారింది. పల్లె పండుగ కార్యక్రమంలో ఈ ప్రధాన రహదారి సమస్య పరిష్కారం అవుతుందని ప్రజలు భావించినా వారికి నిరాశే ఎదురైంది. నిత్యం రద్దీగా ఉండే ఈ గోసాల- వణుకూరు - మద్దూరు ప్రధాన రహదారిని ఉపాధి హామీ నిధులు ఫేజ్ - 2లో అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. నియోజకవర్గంలో పలు ప్రధాన రహదారుల అభివృద్ధి వేగంగా జరుగుతుంది. ఏకంగా రూ. 76 కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టారు. కాని ఈ రహదారిపై శీతకన్ను వేయడంపై ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా రహదారి అభివృద్ధిపై ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు దృష్టి సారించి త్వరగా పనులు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



వణుకూరు -మద్దూరు రోడ్డుపై గుంతల్లో నిలిచిన వర్షపు నీరు

దూరమైనా రొయ్యూరు మీదుగా ప్రయాణం



అధ్వానంగా మారిన రహదారిపై కంకిపాడుకు వెళ్లాలంటే నరకం కనిపిస్తోంది. మద్దూరు - రొయ్యూరు - గొడవర్రు మీదుగా వెళ్లాలి. ఎమ్మెల్యే బోడె ప్రసాద్ దృష్టికి సమస్యను తీసుకు వెళ్లాం ఫేజ్ -2లో ఉపాధి హామీ నిధులతో రహదారి అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించామని, త్వరలోనే పనులు చేపడతామని హామీ ఇచ్చారు. త్వరగా పనుల చేపట్టాలి.

- తీట్ల మధు, మద్దూరు



సీఎం సహాయనిధి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్

పేదలకు ఆసరాగా సీఎం సహాయనిధి

పెనమలూరు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : సీఎం చంద్రబాబు ప్రవేశపెట్టిన అత్యద్భుత పథకం సీఎం సహాయనిధి ఎన్నో వేల కుటుంబాలకు ఆసరాగ నిలుస్తుందని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. మంగళవారం పోరంకి టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా 50 మందికి 18.51లక్షల సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ, గడచిన ఏడాది కాలంలో నియోజకవర్గంలో 859 మందికి రూ. 7.91కోట్ల మేర పేదవారికి సాయం అందించామని, నియోజకవర్గ ప్రజల తరపున ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కూటమి నేతలు అనుమోలు ప్రభాకరరావు, వెలగపూడి శంకరబాబు, మారుపూడి ధనకోటేశ్వరరావు, యార్లగడ్డ సుచిత్ర, సంగెపు రంగారావు, తుమ్మల రాంకుమార్, ముసునూరు శ్రీధర్, యేకుల విజయేంద్ర పాల్గొన్నారు.

ఎస్సీ శ్మశాన వాటికలకు స్థలం మంజూరు

కంకిపాడు : నియోజకవర్గంలో ఎస్సీల శ్మశాన వాటికకు అవసరమైన 8.30 ఎకరాల స్థలం మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ తెలిపారు. స్థానిక విలేకరులతో మంగళవారం మాట్లాడుతూ, ఉప్పలూరుకు ఎకరం, క్రిస్టియన్‌పేటకు ఎకరం, కుందేరుకు 0.50 సెంట్లు, మారేడుమాకకు 0.50 సెంట్లు, చలివేంద్రపాలెంకు 0.30 సెంట్లు, కంకిపాడుకు 0.50 సెంట్లు, కొణతనపాడుకు 0.50 సెంట్లు, పెనమలూరుకు 0.50 సెంట్లు, వణుకూరుకు 0.50 సెంట్లు, గండిగుంటకు 0.50 సెంట్లు, కడవకొల్లుకు 0.50 సెంట్లు, బోళ్లపాడుకు 0.50 సెంట్లు, చినఓగిరాలకు 0.50 సెంట్లు, ఆకునూరుకు 0.50 సెంట్లు, పెద్దఓగిరాలకు 0.50 సెంట్లు కేటాయించినట్లు తెలిపారు. స్థలం కేటాయించిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, యువ నాయకుడు లోకేష్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

విజయవాడ ప్రిమియర్ లీగ్ క్రికెట్ పోటీలకు
పెనమలూరు నుంచి నాలుగు టీంలు

పెనమలూరు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : విజయవాడలో త్వరలో జరగనున్న విజయవాడ ప్రీమియర్ లీగ్ టీ-20 క్రికెట్ టోర్నమెంటులో పాల్గొనేందుకు పెనమలూరు నియోజకవర్గం నుంచి నాలుగు టీంలను పంపించనున్నట్లు యువనేత బోడె వెంకట్రామ్ తెలిపారు. మంగళవారం ప్రీమియర్ లీగ్‌కు సంబంధించిన విధివిధానాలు, రిజిస్ట్రేషన్ల ప్రక్రియపై ఎంపీ కేశినేని చిన్ని ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో బోడె వెంకట్రాం పాల్గొని మాట్లాడారు. టోర్నమెంటుకు హాజరయ్యే టీంల సభ్యుల వయస్సు 16 నుండి 35 సంవత్సరాల మధ్య ఉండాలని తెలిపారు. క్రికెట్ లీగ్‌లో పాల్గొనదలచిన వారుపోరంకి టీడీపీ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు.

సస్యరక్షణతో అధిక దిగుబడులు

హనుమాన్‌జంక్షన్‌రూరల్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టటంతో వరిలో అధిక దిగుబడులు సాధించవచ్చని ఏవో బి.రంగనాథ్‌బాబు సూచించారు. పెరికీడు, ఎస్.ఎన్.పాలెం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా సిబ్బంది, రైతులతో కలిసి వరి పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సీఆర్పీ నాగలక్ష్మీ, ఐసీఆర్పీ దుర్గమ్మ, రంగమ్మ, వీఏఏ సంధ్య, సురేంద్ర, చెన్నుబోయిన గణేష్, మాయర శ్రీనివాసరావు, నంతోష్, దొంగల శ్రీనివాసరావు పాల్గొన్నారు.



బాధితులను పరామర్శిస్తున్న యార్లగడ్డ సతీష్, ఆళ్ల గోపాలకృష్ణ

అగ్నిప్రమాద బాధితులకు అండగా ఉంటాం

హనుమాన్‌జంక్షన్‌రూరల్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ సహాయ సహకారాలతో పాటు టీడీపీ కూడా అండగా ఉంటుం దని అగ్ని ప్రమాద బాధితులకు యార్లగడ్డ సతీష్ భరోసా కల్పించారు. సింగన్నగూడెంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో ఇళ్లు కోల్పోయిన బాధితులకు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సూచన మేరకు మంగళవారం ఆళ్ల గోపాలకృష్ణ, దయాల రాజేశ్వరరావులతో కలిసి ఆయన పరామర్శించారు. ప్రమాదంలో ఆస్తి పత్రాలు, దుస్తులతో సహా సర్వం కోల్పోయామని, ఆదుకోవాలని పలగాని రంగారావు, కొండయ్య కోరారు. ఈవిషయమై ఎమ్మెల్యే ఇప్పటికే అధికారులతో మాట్లాడారని, పార్టీ కూడా అండగా ఉంటుందని బాధితులకు యార్లగడ్డ సతీష్ హామీ ఇచ్చారు.



జంక్షన్‌లో ఆటో డ్రైవర్లు నిర్వహిస్తున్న నిరసన ప్రదర్శన

ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి

హనుమాన్‌జంక్షన్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : స్త్రీ శక్తి పథకం కారణంగా ఉపాధి కోల్పోతున్న ఆటో డ్రైవర్లును రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ మంగళవారం జంక్షన్‌లో ఆటోడ్రైవర్లు నిరసన ప్రదర్శన నిర్వహించారు. జై భీమ్ ఆటో ఓనర్సు అండ్ వర్కర్సు యూనియన్ ఆధ్వర్యంలో నాలుగు రోడ్లలోని ఆటోస్టాండ్ కార్మికులంతా ప్లకార్డులు చేబూని ర్యాలీ నిర్వహించారు. ప్రదర్శన అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. సంఘం అధ్యక్ష కార్యదర్శులు కాటుమాల ఆనంద్ కుమార్, గుడిమెల్ల నాగరాజు, సీఐటీయూ కార్యదర్శి నల్లి ఆంజనేయులు ర్యాలీలో పాల్గొన్నారు.



ఉంగుటూరులో యూరియా కోసం బారులు తీరిన రైతులు

యూరియా కోసం ఆందోళన చెందొద్దు

అన్ని సొసైటీలకు సరఫరా చేసేందుకు ప్రభుత్వం చర్యలు ఏడీఏ సునీల్

గన్నవరం, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : యూరియా కోసం రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదని అన్ని పీఏసీఎస్‌లకు త్వరలోనే వస్తుందని, అందుకు ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టిందని వ్యవసాయశాఖ ఏడీఏ ఎం.సునీల్ అన్నారు. మంగళవారం స్థానిక ఎరువుల దుకాణంలో జరుగుతున్న యూరియా పంపిణీని పరిశీలించారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ రైతులకు యూరియా అందుబాటులోకి వస్తుందన్నారు. ఇప్పటికే గన్నవరం, బుద్ధవరం, వీరపనేనిగూడెం పీఏసీఎస్‌లకు యూరియా వచ్చిందని మిగిలిన సొసైటీలకు కూడా వస్తుందన్నారు. యూరియా కోసం ఎలాంటి ఆందోళన పడాల్సిన పని లేదని ప్రభుత్వం సరఫరా చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తుందన్నారు. ఏవో శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉంగుటూరు : యూరియా కోసం వందలాదిమంది రైతులు మంగళవారం ఉదయం నుంచి ఉంగుటూరు ప్రధానసెంటర్లోని కోరమాండల్ మన గ్రోమోర్ దుకాణం వద్ద బారులు తీరారు. కేవలం 20 టన్నుల (450బస్తాలు)యూరియా మాత్రమే స్టాక్ వుండటంతో రైతులు సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. తహసీల్దార్ జాలాది విమలకుమారి, మండల వ్యవసాయాధికారి గద్దె రమేష్, ఎస్సై యు.గోవిందు షాపు వద్దకు చేరుకుని తమ పర్యవేక్షణలో ప్రతిరైతుకు రెండు బస్తాల చొప్పున యూరియా పంపిణీ చేశారు. యూరియా అందని రైతులు ఆందోళన చెందవద్దని నాలుగైదు రోజుల్లో 10 లారీల యూరియా మండలంలో ప్రతి పీఏసీఎస్‌కు సరఫరా చేయడం జరుగుతుందని ఏవో రమేష్ రైతులకు సర్దిచెప్పారు.

విజిలెన్స్ తనిఖీలు

ఉంగుటూరులో యూరియా పంపిణీ ప్రక్రియను మంగళవారం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఎస్పీ యు.బంగార్రాజు, ఎస్సై సాయికృష్ణ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పంపిణీ ప్రక్రియపై సిబ్బందిని ఆరాతీసిన ఆయన అర్హులైన రైతులందరికీ యూరియా సక్రమంగా పంపిణీ చేయాలని సూచించారు.







రాష్ట్రాభివృద్ధికి పవన్‌కల్యాణ్ కృషి మరువలేనిది

ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

గన్నవరం, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రాభివృద్ధికి ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చేస్తున్న కృషి మరువలేనిది అని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. రామవరప్పాడు పంచాయతీ కార్యాలయం వద్ద జనసేన నాయకుల ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కేక్ కట్ చేసి జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి చలమలశెట్టి రమేష్‌బాబుకు తినిపించారు. 50 మంది పారిశుధ్య కార్మికులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొల్లా ఆనంద్ కుమార్, చిమటా రవి వర్మ, నాభిగాని కొండ, సాంబశివనాగరాజు, కూనపురెడ్డి నాని, హరి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

● గన్నవరం, గొల్లనపల్లి, ముస్తాబాద, సావరగూడెం, సూరంపల్లి, చనుపల్లివారిగూడెం తదితర గ్రామాల్లో జనసేన జిల్లా జాయింట్ సెక్రటరీ చిమట రవివర్మ ఆధ్వర్యంలో పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో జనసేన నాయకులు కేకులు కట్ చేశారు. నియోజకవర్గ ఇన్‌చార్జి చలమలశెట్టి రమేష్‌బాబు, పసుమర్తి చంద్రశేఖర్, కోన వెంకటదుర్గాప్రసాద్, పల్లి కార్తీక్ తనూజ, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



పెదఅవుటపల్లిలో కేకు కట్ చేస్తున్న నాయకులు





రామవరప్పాడులో కేకు కట్ చేసి రమేష్‌బాబుకు తినిపిస్తున్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు.. ఉయ్యూరు సెంటర్‌లో కేకు కట్ చేస్తున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్

రక్తదానం ప్రాణదానంతో సమానం

పెనమలూరు : రక్తదానం ప్రాణదానంతో సమానమని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ వ్యాఖ్యానించారు. మంగళవారం జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ జన్మదినం సందర్భంగా జనసైనికులు తాడిగడప సెంటరులో ఏర్పాటు చేసిన ర్తదాన శిబి రానికి ముఖ్య అతిథిగా విచ్చేసి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బొల్లం వీరన్‌కుమార్, పండమనేని శ్రీనివాస్, గరికిపాటి ప్రసాద్, సుధీర్, జీవ, రమాదేవి, నియోజకవర్గ జనసైనికులు, వీరమహిళలు, కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

● యనమలకుదురు, కానూరు, పోరంకి, తాడిగడప, చోడవరం, పెదపులిపాకల్లో పవన్ అభిమానులు జన్మదిన వేడుకలను జరుపుకొన్నారు. జన్మదిన కేకులను కోసి పంచిపెట్టారు. వణుకూరులో జరిగిన జన్మదిన వేడుకల్లో గ్రామ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నసంతర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎయిర్ పోర్టు అథారిటీ సభ్యుడు ముప్పారాజా, బోయిన రోహిణి, నాగరాజు, పచ్చిపాల శేఖర్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఉయ్యూరు : ఉపముఖ్య మంత్రి పవన్‌కళ్యాణ్ పుట్టిన రోజు వేడుక ఉయ్యూరు సెంటర్‌లో మంగళవారం జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై , కూటమి నాయకులతో కలసి కేకు కట్ చేసి స్వీట్లు పంచారు. కూనపరెడ్డి శ్రీనివాసరావు, గుర్రాల మధుసూదనరావు, ప్రసాద్ పాల్గొన్నారు.

హనుమాన్‌జంక్షన్ : డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జన్మదినం సందర్భంగా జనసేన రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ గరికపాటి శివశంకర్ మంగళవారం స్థానిక అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మండలి రాజేష్ ,జనసేన అభిమానులు పాల్గొన్నారు.

హనుమాన్‌జంక్షన్‌రూరల్: పెరికీడులో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా రాణా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో 54 మొక్కలు నాటినట్టు అధ్యక్షుడు సుంకర సాంబశివరాయల్ తెలిపారు. సర్పంచ్ జాన్‌ప్రకాష్, కార్యదర్శి రామకృష్ణ, గొట్టాపు ప్రవీణ్‌కుమార్, ముచ్చర్ల గిరిబాబు, షేక్ రహీం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉంగుటూరు : మండల వ్యాప్తంగా జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలను ఆపార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. పెదఅవుటపల్లిలో జనసేన నాయకులు లావు రాఘవరావు, తోట వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో భారీ కేకు కట్ చేసి పంచి పెట్టారు. పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఏఎంసీ వైస్‌చైర్మన్ కొండేటి వెంకటేశ్వరరావు, జనసైనికులు అంకోలు వెంకటేశ్వరరావు, పసుపులేటి శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు యార్లగడ్డ విజయబాబు, గొట్టుముక్కల కృష్ణారావు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లాక్రోస్ క్రీడలో రా'రాజ్'!

● మట్టిలో మాణిక్యం, వివిధ క్రీడల్లో జాతీయ స్థాయిలో పతకాలు
● అంతర్జాతీయ పోటీలకు అవకాశం వచ్చినా వెళ్లలేని ఆర్థిక నిస్సహాయత



ఆంధ్రజ్యోతి, నందిగామ: మట్టిలో మాణిక్యాల ప్రతిభకు ఆర్థిక చేయూత కూడా ఉంటే అంతర్జాతీయ యవనికపై ఎంతోమంది క్రీడాకారులు దేశ ఖ్యాతిని పెంచుతారనడంలో ఏమాత్రం సందేహం లేదు. నందిగామ పట్టణంలోని ఒక పేద కుటుంబంలో జన్మించిన ఓర్సు వెంకటేశ్వరరాజ్ లాక్రోస్ (హాకీ తరహా క్రీడ) జాతీయ జట్టుకు ఎంపికై ఆర్థిక పరిస్థితులు సహకరించక అల్లాడిపోతున్నాడు.పలు చోట్ల జరిగిన క్రీడా పోటీల్లో రాజ్ ప్రతిభను గమనించిన హరికుమార్ అనే లాక్రోస్ జాతీయ రిఫరీ ఆయన్ను లాక్రోస్ వైపు అడుగులు వేయించారు. ఆర్థిక స్థితిగతులు బాగా లేకపోయినా రాజ్ తండ్రి కొండలరావు విజయవాడలో లాక్రోస్ క్రీడలో శిక్షణ ఇప్పించారు. ఎన్టీఆర్ జిల్లా జట్టుకు ఎంపికైన రాజ్ తిరుపతిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించారు. ఆయన ప్రతిభను గమనించిన సెలక్టర్లు రాష్ట్ర జట్టులో చాన్స్ ఇచ్చారు. 2024లో ఆగ్రాలో జరిగిన జాతీయ పోటీల్లోనూ ప్రతిభ కనబరచడడంలో అంతర్జాతీయ పోటీలకు ఎంపిక చేశారు. ఇప్పటి వరకూ లాక్రోస్ క్రీడకు క్రీడఒలంపిక్స్‌లో గుర్తింపు లేకపోవడంతో శాప్ గుర్తింపు కూడా రాలేదు. దీంతో రాజ్‌కు ప్రభుత్వ సాయం అందడం లేదు. సౌదీ అరేబియాలో జరిగే అంతర్జాతీయ పోటీలకు ఆహ్వానం అందుకున్న రాజ్ ఆర్థిక పరిస్థితి దీనంగా ఉండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడు.

బహుళ క్రీడా ప్రవీణుడు

లాక్రోస్‌తో పాటు పలు క్రీడల్లో రాజ్ అంతర్జాతీయ పోటీలకు భారత్ తరఫున ఆడేందుకు ఎంపికయ్యాడు. రెజ్లింగ్‌లో జాతీయ పోటీల్లో బ్రాంజ్ మెడల్ సాధించి కజికస్థాన్‌లో జరిగిన ప్రపంచకప్ పోటీలకు ఎంపికయ్యాడు. ఆర్థిక స్థోమత లేక పోటీలకు వెళ్లలేదు ఫెన్సింగ్ (కత్తియుద్ధం)లో విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి, గుజరాత్‌లో జరిగిన జాతీయ పోటీల్లో పాల్గొని పతకాలు సాధించాడు. మోడరన్ పెన్ కాట్‌లా విభాగంలో రన్నింగ్, షూటింగ్ విభాగాల్లో విజయవాడలో జరిగిన రాష్ట్ర పోటీల్లో సిల్వర్ మెడల్ సాధించాడు.





మనసున్న మారాజులు ముందుకు రావాలి

లాక్రోస్ క్రీడలో ప్రతిభ కనబరిచి దేశం తరఫున అర్హత సాధించి సౌదీ అరేబియా వెళ్లేందుకు డబ్బు లేక ఇబ్బందులు పడుతున్నాడు. లాక్రోస్ అసోసియేషన్‌కు రూ.2లక్షలు చెల్లిస్తేనే సౌదీలో అడుగుపెట్టగలడు. తనతో పాటు ఎంపికైన 11 మంది డబ్బులు చెల్లించి పోటీలకు సిద్ధం కాగా, రాజ్ మాత్రం సాయం కోసం వేచి చూస్తున్నాడు. సమాజంలో ఆర్థికంగా ఎదిగినవారు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి రాజ్ ప్రతిభకు బాసటగా నిలవాల్సిన ఎంతైనా ఉంది.

దుర్గగుడికి అంబులెన్స్ విరాళం



అంబులెన్స్ తాళాలు ఈవోకు అప్పగిస్తున్న జీఆర్‌టీ జ్యూవెలర్స్ ప్రతినిధులు

ఇంద్రకీలాద్రి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): దుర్గగుడికి వచ్చే భక్తుల్లో ఎవరికైనా అనారోగ్య సమస్యలు ఏర్పడి అత్యవసర పరిస్థితులు తలెత్తితే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించేందుకు ఆధునిక సదుపాయాలతో కొత్త అంబులెన్స్‌ను మంగళవారం దుర్గగుడికి జీఆర్‌టీ జ్యూవెలర్స్ విరాళంగా ఇచ్చింది. అంబులెన్స్‌కు పూజలు నిర్వహించిన అనంతరం ఈవో శీనానాయక్‌కు జీఆర్‌టీ జ్యూవెలర్స్ ప్రతినిధులు తాళం చెవులు, వాహనానికి సంబంధించిన పత్రాలను అప్పగించారు. ప్రస్తుతం దేవస్థానంలో ఒక అంబులెన్స్ మాత్రమే ఉందని, అదీ కొండ దిగువన మహామండపం వద్ద ఉండటంతో ఎదురవుతున్న ఇబ్బందుల దృష్ట్యా జీఆర్‌టీ జ్యూవెలరీ వారిని విరాళం ఇమ్మని కోరగా వారు స్పందించి అంబులెన్స్ అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ అంబులెన్స్ కొండపైన సమాచార కేంద్రం వద్ద ఉంటుందని భక్తుల అవసరార్థం ఇంకో అంబులెన్స్ కూడా అవసరమని, దాతలు ఎవరైనా ముందుకు వచ్చి సహకరించాలని కోరారు. జీఆర్‌టీ జ్యూవెలర్స్ విజయవాడ ప్రతినిధులు, వరుణ్ మోటార్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

11న ఏచూరి ప్రథమ వర్ధంతి సభ

● సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

గవర్నర్‌పేట, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): సీపీఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 11న సాయంత్రం 5 గంటలకు సీపీఎం పూర్వ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభ ఎంజీ రోడ్డులోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నట్టు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వీ శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభలో సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు రాఘవులు పాల్గొని ప్రసంగిస్తారని, పార్టీ రాష్ట్ర నేతలు పాల్గొని నివాళులర్పిస్తారని, నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని కోరారు.



రేటింగ్‌లు సాధించిన అకాడమీ విద్యార్థులు

గ్లోబల్ చెస్ విద్యార్థులకు అంతర్జాతీయ రేటింగ్స్

విజయవాడ స్పోర్ట్స్, సెప్టెంబర్ 2 (ఆంధ్రజ్యోతి): ఆగస్టు 21 నుంచి 25 వరకు సిద్ధార్థ అకాడమీలో జరిగిన ఇంటర్నేషనల్ ఓపెన్ చెస్ టోర్నమెంట్‌లో గ్లోబల్ చెస్ అకాడమీ విద్యార్థులు అంతర్జాతీయ చెస్ రేటింగ్‌లను సాధించారని అకాడమీ కార్యదర్శి ఎస్‌కే ఖాసీం తెలిపారు. ప్రియా జైన్ స్టాండర్డ్ - 1533, బ్లిట్జ్ - 1470. విద్యా జైన్ స్టాండర్డ్ - 1470, బ్లిట్జ్ - 1410. హరిదాసు చెట్వీర్ స్టాండర్డ్ - 1480, బ్లిట్జ్ - 1424, షేక్ ఆఫ్షీన్ బ్లిట్జ్ - 1403. గిరాజా నందన్ జంగల బ్లిట్జ్ - 1435 రేటింగ్ సాధించారని, వారికి సంస్థ తరుపున శుభాకాంక్షలు తెలుపుతున్నామని అకాడమీ అధ్యక్షుడు రాజేంద్ర తెలిపారు.

లోను పేరుతో రూ.2లక్షలకు టోకరా

● సైబర్ నేరగాళ్లతో ఎస్ బ్యాంకు మేనేజర్ కుమ్మక్కు..!
● వ్యక్తి ఖాతాలో తెలియకుండానే రూ.82లక్షల లావాదేవీలు
● సైబర్ నేరగాళ్ల ఫోన్‌తో బ్యాంకుకు వచ్చిన బాధితుడు
● పరారీలో బ్యాంకు మేనేజర్ అజయ్‌కుమార్..?

గుడివాడ, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): లోను ఇప్పిస్తానని నమ్మించి బ్యాంకు మేనేజర్ బాధితుడి నుంచి ఏకంగా రూ.2లక్షలు స్వాహా చేశారు. వన్‌టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుడివాడ ఎస్ బ్యాంకు మేనేజర్ పీకా అజయ్‌కుమార్ గన్నవరం మండలం కేసరపల్లికి చెందిన గుర్రపుకొండ శ్రీధర్‌కు బ్యాంకు నుంచి భారీగా లోను ఇప్పిస్తానని చెప్పి ఖర్చుల కింద రూ.2లక్షలు నగదు తీసుకున్నాడు. శ్రీధర్ పేరున బ్యాంకులో ఖాతా తెరిచాడు. ఆ సమయంలో ఇచ్చే ఈ-మెయిల్ ఐడీ, సెల్ నెంబర్‌ను సైబర్ నేరగాళ్లకు అందజేశాడు. ఆ వివరాలతో సైబర్ నేరగాళ్లు శ్రీధర్ ఖాతా నుంచి సుమారు రూ.82లక్షల మేర నగదు లావాదేవీలు చేశారు. ఏం పనిచేస్తావంటూ సైబర్ నేరస్థుల నుంచి ఫోన్ రావడంతో అనుమానం వచ్చి బ్యాంకుకు వెళ్లి ఖాతాను చూసుకోగా భారీగా నగదు లావాదేవీలు జరిగినట్టు గుర్తించి మేనేజర్‌ను నిలదీశాడు. ప్రస్తుతం బ్యాంకు మేనేజర్ అజయ్‌కుమార్ సెలవులో ఉన్నట్టు సమాచారం. తన ఖాతాలో తనకు తెలియకుండా లక్షల్లో లావాదేవీలు చేసి, లోను ఇప్పిస్తానని రూ.2లక్షల తీసుకుని బ్యాంకు మేనేజర్ అజయ్‌కుమార్ తనను మోసం చేసాడని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ పీ గౌతమ్‌కుమార్ తెలిపారు.

కరివేపాకు తేలేదని కారుకూతలు

● వాచ్‌మెన్‌ను ఫోన్‌లో బూతులు తిట్టిన లైన్ ఇన్‌స్పెక్టర్
● సోషల్ మీడియాలో వైరల్

ఉయ్యూరు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): కరివేపాకు తేలేదని కిందిస్థాయి ఉద్యోగిపై ఏపీసీపీడీసీఎల్ పెద ఓగిరాల లైన్ ఇన్‌స్పెక్టర్ అసభ్యకర తిట్లతో చంపుతానని బెదిరించిన వైనం మంగళవారం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. పెద ఓగిరాల విద్యుత్ సబ్‌స్టేషన్‌లో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న నాగరాజుకు అక్కడ లైన్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న సత్యనారాయణ ఫోన్‌చేసి కరివేపాకు ఎందుకు తేలేదని అరిచాడు. ఏబీఎల్ బ్రేక్‌డౌనై ట్రిప్పు అవుతుందని లైన్‌మెన్ చెబితే వెళ్లానని చెప్పగా నాగరాజు మండిపడుతూ నేను చెప్పిన పనిచేయకుండా లైన్‌మెన్ చెబితే వెళతావా అంటూ చిర్రెత్తిపోయాడు. ఉద్యోగం నుంచి పీకిచ్చేస్తానని బెదిరిస్తూ బండబూతులు తిట్టి హెచ్చరించడంపై సోషల్ మీడియాలో తీవ్ర వ్యతిరేకత వస్తోంది. సదరు లైన్ ఇన్స్‌పెక్టర్‌పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటాం.. డీ కృష్ణనాయక్, ఉయ్యూరు డివిజన్ ఈఈ

పెద ఓగిరాల సబ్‌స్టేషన్ వాచ్‌మెన్‌ను లైన్ ఇన్‌స్పెక్టర్ బూతులు తిట్టిన విషయం తెలిసింది. దీనిపై విచారించి చర్యలు తీసుకుంటాం.

కోహినూర్ లాంటి కలెక్టర్ వల్లే బంగారు పతకాలు

● మంత్రి సత్యకుమార్ యాదవ్ ● సంపూర్ణతా అభియాన్ సారథులకు ఘన సత్కారం ● ఆకాంక్షిత మండలాల ప్రగతికి నీతి ఆయోగ్ పట్టం



సత్కారాలు పొందిన అధికారులతో మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ కేశినేని చిన్ని

వన్‌టౌన్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని కేంద్రం ప్రకటించిన ఇబ్రహీంపట్నం, పెనుగంచిప్రోలు ఆకాంక్షిత మండలాలు.. ఆదర్శ మండలాలుగా ప్రపంచం ముందు, భారతదేశం ముందు సగర్వంగా నిలిచాయని, కోహినూర్ లాంటి కలెక్టర్ లక్ష్మీశ నేతృత్వంలోని అధికార యంత్రాంగం కృషివల్లే ఈ రెండు మండలాలకు నీతి ఆయోగ్ బంగారు పతకాలు లభించాయని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. 2023లో ప్రధానమంత్రి ఆకాంక్షిత బ్లాక్స్‌లో సంపూర్ణతా అభియాన్ సమ్మాన్ సమరోహ మంగళవారం విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరిగింది. మంత్రి సత్యకుమార్ యాదవ్, 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్, కలెక్టర్ జీ లక్ష్మీశతో కలిసి ప్రగతిలో భాగస్వాములైన అధికారులు, సిబ్బందికి బంగారు పతకాలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ముఖ్య అతిథులు కలెక్టర్ లక్ష్మీశను ప్రత్యేకంగా సత్కరించి, అభినందనలు తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. ఆకాంక్ష హాట్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు ప్రధానమంత్రి కృషి చేస్తున్నారని, దీని ఫలితమే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలబడిందన్నారు. అన్ని జిల్లాలు, మండలాలకు పథకాలు అందుతున్నప్పుడు కొన్ని ప్రాంతాలు వెనకబాటుతనాన్ని సరిదిద్ది అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో కేంద్రం ఆకాంక్షిత జిల్లాలు, బ్లాకులను ప్రకటించిందన్నారు. బంగారు పతకాలు అందుకుంటున్న ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాలను అత్యున్నత శిఖరాలపై నిలబెట్టిన ఘనత చంద్రబాబుదని పేర్కొన్నారు. ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ జిల్లాలోని రెండు మండలాలకు నీతి ఆయోగ్ బంగారు పతకాలు రావడం అభినందనీయమన్నారు. ప్రతి మండలంలోనూ కామన్ ఫెసిలిటీ సెంటర్ (సీఎఫ్‌సీ) ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్ మాట్లాడుతూ ఆకాంక్షిత బ్లాకుల కార్యక్రమం విజయవంతమైందనడానికి ఎన్టీఆర్ జిల్లా సాధించిన ఫలితాలే నిదర్శనమన్నారు.

సమష్టి కృషి ఫలితం ఈ విజయం: కలెక్టర్

ఆకాంక్షిత బ్లాకుల కార్యక్రమం, ఆరోగ్యం 8 పోషణ, విద్య, వ్యవసాయం - అనుబంధ రంగాలు, ప్రాథమిక మౌలిక వసతులు, సామాజిక అభివృద్ధిలోని 40 సూచికలు, వాటి వెయిటేజీ తదితరాలను కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అన్ని శాఖల సమష్టి కృషితో ముఖ్యంగా వైద్యారోగ్యం, మహిళా, శిశు సంక్షేమం, డీఆర్‌డీఏ అధికారుల కృషి కారణంగా ఈ విజయం సాధించామన్నారు.

సత్కారం పొందిన అధికారులు

సీపీవో వై శ్రీలత, డీఎంహెచ్‌వో డాక్టర్ ఎం సుహాసిని, ఐసీడీఎస్ పీడీ షేక్ రుక్సానా, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావుతో పాటు పెనుగంచిప్రోలు, ఇబ్రహీంపట్నం ఎంపీడీవోలు, ఏబీపీ కోఆర్డినేటర్లు జీ మోహన్ సందీప్ (పెనుగంచిప్రోలు), పీ శ్రీనివాస్ (ఇబ్రహీంపట్నం), వివిధ మండలా అధికారులు, వైద్యారోగ్యం, వ్యవసాయం, సామాజిక అభివృద్ధి ఫ్రంట్ లైన్ వర్కర్లు సత్కారం అందుకున్నారు. విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, నందిగామ ఆర్‌డీవో కే బాలకృష్ణ పాల్గొన్నారు.



మంత్రి చేతులమీదుగా అవార్డు తీసుకుంటున్న డీఎంహెచ్‌వో సుహాసిని

దసరా, దీపావళికి ప్రత్యేక రైళ్లు పొడిగింపు



రైల్వేస్టేషన్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): దసరా, దీపావళి, చత్ పండుగల సందర్భంగా అదనపు ప్రయాణికుల రద్దీని నియంత్రించేందుకు పలు ప్రాంతాల నుంచి నడిచే ప్రత్యేక రైళ్లను ఇంకొంతకాలం కొనసాగిస్తున్నట్టు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్‌వో ఏ శ్రీధర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 07191 కాచిగూడ - మధురై సోమవారాల్లో బయలుదేరుతుంది. 07192 మధురై కాచిగూడ బుధవారాల్లో నడుస్తుంది. 07193 హైదరాబాద్ - కొల్లం శనివారాల్లో నడుస్తుంది. 07194 కొల్లం - హైదరాబాద్ సోమవారాల్లో నడుస్తుంది. 07230 హైదరాబాద్ - కన్యాకుమారి బుధవారాల్లో నడుస్తుంది. 07229 కన్యాకుమారి - హైదరాబాద్ శుక్రవారాలలో నడుస్తుంది. 07637 తిరుపతి - సాయినగర్ షిరిడీ ఆదివారాల్లో నడుస్తుంది. 07219 నరసాపూర్ - తిరువణ్ణామలై బుధవారాల్లో నడుస్తుంది. 07220 తిరువణ్ణామలై - నరసాపూర్ గురువారాల్లో నడుస్తుంది. 06055 పొడనూర్ - బరోని శనివారాల్లో నడుస్తుంది. 06056 బరోని - పొడనూర్ మంగళవారాల్లో నడుస్తుంది. 06063 కోయంబత్తూర్ - ధన్‌బాద్ శుక్రవారాల్లో నడుస్తుంది. 06064 ధన్‌బాద్ - కోయంబత్తూరు సోమవారాల్లో నడుస్తుంది. 06077 చెన్నై సెంట్రల్ సంత్రాగచ్చి శనివారాల్లో నడుస్తుంది. 06078 సంత్రాగచ్చి - చెన్నై సెంట్రల్ సోమవారాల్లో నడుస్తుంది. 07027 చర్లపల్లి - బ్రహ్మపూర్ శుక్రవారాల్లో నడుస్తుంది. 07028 బ్రహ్మపూర్ - చర్లపల్లి శనివారాల్లో నడుస్తుంది. 07225 చర్లపల్లి - షాలిమార్ (కోల్‌కతా) సోమవారాల్లో నడుస్తుంది. 07226 షాలిమార్ (కోల్‌కత్తా) - చర్లపల్లి మంగళవారాల్లో నడుస్తుంది. కాగా, 07225, 07226 చర్లపల్లి, భద్రక్, బాలేశ్వర్, ఖర్గపూర్, సత్రాగచ్చి, షాలిమార్ స్టేషన్‌లకు సంబంధించి సమయాలను గమనించాలని విజయవాడ పీఆర్‌వో నుస్రత్ ఎం మండ్రూపకర్ ఒక ప్రకటనలో తెలిపారు.

02439 పూరీ - పాట్నా సెప్టెంబరు 13 నుంచి 29 వరకు, 08440 పాట్నా - పూరీ ఆదివారాల్లో నడుస్తుంది. 02811 భువనేశ్వర్ - యశ్వంత్‌పూర్ శనివారాల్లో నడుస్తుంది. 02812 యశ్వంత్‌పూర్ - భువనేశ్వర్ సోమవారాల్లో నడుస్తుంది. 08581 విశాఖపట్నం - ఎస్ఎంవీటీ బెంగళూరు ఆదివారాల్లో నడుస్తుంది. 08582 ఎస్ఎంవీటీ బెంగళూరు - విశాఖపట్నం సోమవారాల్లో నడుస్తుంది. 08547 విశాఖపట్నం - తిరుపతి బుధవారాల్లో నడుస్తుంది. 08548 తిరుపతి - విశాఖపట్నం గురువారాల్లో నడుస్తుంది. 08579 విశాఖపట్నం - చర్లపల్లి శుక్రవారాల్లో నడుస్తుంది. 08580 చర్లపల్లి - విశాఖపట్నం శనివారాల్లో నడుస్తుంది.



అభయాంజనేయ స్వామి దేవస్థానంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్

అభయాంజనేయ స్వామి సన్నిధిలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు

హనుమాన్‌జంక్షన్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ మంగళవారం స్థానిక అభయాంజనేయ దేవస్థానంలో స్వామిని దర్శనం చేసుకున్నారు. ఆయన రాజమండ్రి నుంచి విజయవాడ వెళ్తూ మార్గమధ్యంలో హనుమాన్‌జంక్షన్‌లోని అభయాంజనేయ స్వామి దేవస్థానాన్ని సందర్శించారు. ఈవో తారకేశ్వరరావు ఆలయ మర్యాదలతో మాధవ్‌కు స్వాగతం పలికారు. పూజల అనంతరం స్వామి వారి శేషవస్త్రంతో మాధవ్‌ను సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ దయాకర రెడ్డి, ఎస్సీ మోర్చా నేతలు సురేష్ ఉన్నారు. కూటమి నేతలు తోట మురళీధర్, నలగామరాజు, వడ్డి వాసవి, గరికపాటి నాగేశ్వరరావు తదితరులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

వేతన సమస్యలపై హోంగార్డుల సంఘం వినతి

హోంగార్డులు ఎదుర్కొంటున్న వేతన సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని కోరుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌ను రాష్ట్ర హోంగార్డుల సంక్షేమ సంఘం కోరింది. ఈ మేరకు మాధవ్‌కు ఆ సంఘం జంక్షన్ ప్రతినిధి కరప దుర్గాప్రసాద్ వినతి పత్రం అందజేసి సమస్యలను వివరించారు. హోంగార్డులకు సుప్రీం కోర్టు ఇచ్చిన మార్గదర్శకాలు ప్రకారం గౌరవ వేతనాలు ఇవ్వాలని, కానిస్టేబుల్ నియామకాల్లో రిజర్వేషన్ సౌకర్యం మెరుగు పరచాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని హోంగార్డులను కానిస్టేబుల్స్‌గా ప్రమోషన్ ఇవ్వాలని కోరుతు వినతి పత్రం ఇచ్చారు.

జాతీయ లోక్ అదాలత్‌ను జయప్రదం చేయండి

మైలవరం, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఈనెల 13వ తేదీన దేశ వ్యాప్తంగా జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను జయప్రదం చేయాలని మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎం.శైలజ పిలునిచ్చారు. కోర్టు ఆవరణలో మంగళవారం న్యాయవాదులతో ఆమె సమావేశం నిర్వహించారు. రాజీ పడటానికి అవకాశం ఉన్న సివిల్, క్రిమినల్, మనోవర్తి, బ్యాంక్ చెక్కు, బౌన్స్ కేసులు రాజీ చేసే విధం గా కక్షిదారులను చైతన్యం చేసి ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యే విధంగా చేయాలన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.రమేష్‌బాబు, జి.శ్రీనివాసరావు, సీనియర్ న్యాయవాదులు పి.వి.శేషగిరిరావు, ఎస్.వి.కె.సత్యనారాయణరావు, ఓర్సు శ్రీనివాసరావు, వీటి కిషోర్, బుద్ధవరపు వెంకటరావు, ప్రభుత్వ న్యాయవాది ఏ.డి.ప్రసాద్, జి.కొండూరు, మైలవరం, రెడ్డిగూడెం ఎస్సైలు సతీష్, కె.సుధాకర్, బి.మోహన్‌రావు పాల్గొన్నారు.

మద్యం మత్తులో డ్రెయినేజీలో పడి వ్యక్తి మృతి

రెడ్డిగూడెం, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో ఉన్న ఒక వ్యక్తి డ్రెయినేజీలో పడి మృతి చెందిన వైనమిది. ఖమ్మం జిల్లా కల్లూరు మండలం చెన్నూరు గ్రామానికి చెందిన పెనుగొండ పెద్దిరాజు (39)కు ఓబులాపురం గ్రామానికి చెందిన మల్లేశ్వరితో పదేళ్ల క్రితం వివాహం అయ్యింది. అప్పట్నుంచి కూలి పనులు చేసుకుంటూ ఇక్కడే జీవిస్తున్నాడు. ఆదివారం రాత్రి గ్రామంలో గణేష్ నిమజ్జనంలో పాల్గొని మద్యం తాగి ఇంటికి వస్తూ పక్కనే ఉన్న డ్రెయినేజీలో పడిపోయాడు. స్థానికులు కొద్ది సేపటి తర్వాత గమనించి బయటకు తీసి మైలవరం ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే అతను మృతి చెందాడు. మృతునికి ఇద్దరు పిల్లలున్నారు. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సత్యకుమార్ యాదవ్, చిత్రంలో ఎంపీ శివనాథ్, కలెక్టర్ లక్ష్మీశ, ఈవో శీనానాయక్


మైసూర్‌ను మరిపించేలా దసరా ఉత్సవ్

● రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

కలెక్టరేట్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): నవ్యాంధ్ర రాజధాని అమరావతి పేరు ప్రతిష్టలు పెరిగేలా సమష్టి కృషితో విజయవాడ ఉత్సవ్‌ను నిర్వహిద్దామని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ఏపీఎస్ రెడ్డి వీసీ హాల్‌లో విజయవాడ ఉత్సవ్‌పై జరిగిన సమావేశంలో మంత్రితోపాటు ఎంపీ కేశినేని శివనాథ్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కే పట్టాభిరామ్, కలెక్టర్ లక్ష్మీశ, సీపీ ఎస్‌వీ రాజశేఖరబాబు, జాయింట్ కలెక్టర్ ఎస్ ఇలక్కియా, వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విజయవాడ నగర ఆధ్యాత్మిక, సాంస్కృతిక, పర్యాటక సౌరభాలను రాష్ట్రం, జాతీయ స్థాయిలో వెదజల్లేలా విజయవాడ ఉత్సవ్‌ను నిర్వహిద్దామన్నారు. దసరా ఉత్సవాలకు రాష్ట్రంతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు రానున్నారని, ఇదే సమయంలో విజయవాడ ఉత్సవ్‌ను నిర్వహించనున్న నేపథ్యంలో ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ మైసూరు ఉత్సవాల తరహాలో విజయవాడలో విజయవాడ ఉత్సవ్ జరగనుందని, దసరా ఉత్సవాలతో పాటు భక్తులకు ఈ ఆధ్యాత్మిక పర్యటన మధురానుభూతులు మిగిల్చేలా, పర్యాటకానికి కొత్త ఊపు తెచ్చేలా ఉత్సవ్ ఉంటుందన్నారు. ఉత్సవాల విజయవంతానికి సమన్వయ కమిటీని ఏర్పాటు చేయనున్నట్టు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. తుమ్మలపల్లి కళాక్షేత్రం, పున్నమిఘాట్, గొల్లపూడి ఎగ్జిబిషన్ వేదిక తదితరాల్లో పటిష్ట ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందన్నారు. హోల్డింగ్ ప్రాంతాల ఏర్పాటు, పటిష్ట భద్రత, నగర సుందరీకరణ, తాగునీరు, పారిశుధ్యం, సీసీ కెమెరాలు, డ్రోన్లతో నిఘా, ఫుడ్ కోర్టుల ఏర్పాటు, హెలీ టూరిజం, వాటర్ స్పోర్ట్స్, సంప్రదాయ కళా ప్రదర్శనలు తదితరాలపై సమావేశంలో చర్చించి ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర బిల్డింగ్స్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్స్ వర్కర్స్ అడ్వయిజరీ కమిటీ ఛైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, దుర్గగుడి ఈవో శీనానాయక్, డీఆర్‌వో ఎం లక్ష్మీ నరసింహం, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య పాల్గొన్నారు.

తెలంగాణ మంత్రి రామానగరానికి రాక

● స్నేహితుడి తల్లి వర్ధంతికి హాజరైన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



కంఠంనేని భారతీదేవి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, అవనిగడ్డ ఎమ్మెల్యే బుద్ధప్రసాద్

చల్లపల్లి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): స్నేహితుడి తల్లి ప్రథమ వర్ధంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మంగళవారం చల్లపల్లి మండలం లక్ష్మీపురం పంచాయతీ పరిధిలోని రామానగరం గ్రామానికి వచ్చారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్నేహితుడు, ఎన్నారై కంఠంనేని వెంకట రంగయ్యబాబు మాతృమూర్తి, దివంగత కంఠంనేని బాబూ రాజేంద్ర ప్రసాద్ (బాబూరావు) సతీమ ణి బసవ భారతీదేవి ప్రథమ వర్ధంతి రామానగరంలో జరిగింది. ఈ సందర్భంగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్నేహితుడి కుటుంబ సభ్యులను కలుసుకున్నారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌తో కలిసి బసవ భారతీదేవి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. రంగయ్యబాబు, సోదరి యార్లగడ్డ శారదాదేవి - ఆయుష్ హాస్పటల్స్ ఎండీ డాక్టర్ యార్లగడ్డ రమేష్‌బాబు దంపతులు, మాజీ ఎంపీపీ యార్లగడ్డ సోమశేఖరప్రసాద్ (లంకబాబు)తో కలిసి కుటుంబ విషయాలు మాట్లాడుకున్నారు.

నియోజకవర్గానికి వచ్చిన తెలంగాణ మంత్రికి స్థానిక ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, మాజీ ఎంపీపీ యార్లగడ్డ లంకబాబు ఘన స్వాగతం పలికారు. మచిలీపట్నం నేషనల్ కళాశాలకు వెళ్లి హెలిప్యాడ్ వద్ద స్వాగతం పలికి అక్కడి నుంచీ రామానగరం తీసుకువచ్చారు. యువనేత మండలి వెంకట్రామ్, ఎన్నారై యార్లగడ్డ అరవింద్, ప్రముకులు డాక్టర్ కంఠంనేని సాయిశ్రీనివాస్, ఎంవీజీ రావు, యార్లగడ్డ దుర్గాప్రసాద్, యార్లగడ్డ హేమాంజనేయ ప్రసాద్, గొరిపర్తి సుబ్బారావు, తుమ్మల శ్రీను, తహసీల్దార్ డీ వనజాక్షి, ఆర్ఐ ఘంటసాల కృష్ణమోహన్, ఎస్ఐ పీఎస్‌వీ సుబ్రహ్మణ్యం, లైజనింగ్ అధికారి హరీష్ పాల్గొన్నారు. తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తమ ప్రాంతానికి రావడంతో స్థానిక కాంగ్రెస్ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. సీనియర్ కాంగ్రెస్ నేత, వార్డుసభ్యుడు మీర్ రిజ్వాన్ నేతృత్వంలో నేతలు కొండేటి భాస్కరరావు తదితరులు పార్టీ కండువా కప్పి సత్కరించారు. మాజీ ఎంపీపీ యార్లగడ్డ లంకబాబు కాంగ్రెస్ నేతలను మంత్రికి పరిచయం చేశారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	127, 136, 147
చికెన్ విత్ స్కిన్	240
చికెన్ స్కిన్‌లెస్	250

నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 570

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

గుడివాడ రూరల్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చక్కగా చదవటం, రాయటం చేస్తున్నారని ఎంఈవో సీహెచ్.రజని అన్నారు. స్థానిక గుడ్‌మెన్‌పేటలోని ప్రాథమిక పాఠశాలలను మంగళవారం ఆమె పరిశీలించారు. విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నది, రాస్తున్నది వివరాలు అడిగి తెలుసుకున్నారు. చదువు ఒక్కటే మేధస్సునిస్తుందని తెలిపారు. పిల్లలతో మమేకమై పాఠశాలలో మధ్యాహ్న భోజనం ఎలా పెడుతున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు సరళమైన భాషలో చక్కగా అర్థమయ్యేలా నాణ్యమైన విద్యను బోధించాలన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సేవలు ఎనలేనివి

● ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



జనసేన కార్యాలయంలో కేక్‌ను కట్ చేస్తున్న వెనిగండ్ల, రావి

గుడివాడ, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి) : కూటమిశ్రేణుల్లో స్ఫూర్తి నింపుతూ ప్రజాసేవకుడిగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేస్తున్న సేవలు ఎనలేనివని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కొనియాడారు. మల్లాయిపాలెం శివారు టిడ్కో కాలనీలో నందు పవన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని డీఎస్పీ ధీరజ్ వినీల్‌తో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రారంభించారు. తొలుత కేక్‌ను కట్ చేశారు. స్థానిక ఏలూరురోడ్డులోని వెంకటేశ్వర రెస్ట్ హోమ్‌లో జనసేన ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావుతో కలిసి ప్రారంభించారు. జీవి మాల్ వద్ద



చోరగూడిలో కేక్‌కట్‌చేస్తున్న సర్పంచ్ కె.పూర్ణకుమారి

జనసేన ఐటీ కో-ఆర్డినేటర్ చింతా రామకృష్ణ సహకారంతో పాదచారులకు టీ, స్నాక్స్ అందించారు. జనసేన ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. మందపాడు నిరాశ్రయుల కేంద్రంలో బీజేపీ టూటౌన్ అధ్యక్షుడు మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) వృద్ధులకు భోజన వసతి కల్పించారు. బీజేపీ నాయకులు బోనం గోపిక, రాంబాబు, గాదె చరణ్, శాలిని, పండు, తదితరులు పాల్గొన్నారు.

పమిడిముక్కల : మంటాడ, తాడంకి, రెడ్డిపాలెం, ముళ్లపూడి, కృష్ణాపురం తదితర గ్రామాల్లో టీడీపీ మండల అధ్యక్షుడు, మొవ్వవ్యవసాయమార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సనకా కిరణ్, తాడిశెట్టి నరేష్, స్థానిక కూటమి నాయకులు జక్కా శ్రీనివాసరావు తదితరులతో కలసి కేక్ కట్‌చేశారు. చోరగూడి పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కె.పూర్ణకుమారి, సుబ్రమణ్యం ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పుట్టిన రోజు వేడుక నిర్వహించి కేక్‌కట్ చేసి , స్వీట్లు పంచారు.

నందివాడ : డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు నందివాడ, తుమ్మలపల్లి గ్రామాల్లో కూటమి నాయకులు, జనసేన మండల అధ్యక్షుడు సువారి తారక రామారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. కేక్ కట్ చేశారు.

గుడ్లవల్లేరు : జనసేన అధినేత , డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలను గుడ్లవల్లేరులో జిల్లా జనసేన ప్రధాన కార్యదర్శి పేర్ని జగన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత కేక్ కట్ చేసి అనంతరం 35 మంది జనసైనికులు రక్తదానం చేశారు. పేదలకు అన్నదానం చేశారు. గుడ్లవల్లేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కల్యాణ కృష్ణయ్య, వీరమహిళ వెణుతురుమిల్లి సర్పంచ్ శేషవేణి, రెల్లి సంఘం



పామర్రులో కేక్ కట్‌చేస్తున్న ఎమ్మెల్యే వర్లకుమార్‌రాజా

అధ్యక్షుడు దుర్గారాజు పాల్గొన్నారు.

పామర్రు: మంగళవారం పామర్రు నియోజకవర్గ ఇన్‌చార్జి తాడిశెట్టి నరేష్ ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజాతో కలసి జిల్లా జనసేన అధ్యక్షుడు బండ్రెడ్డి రామకృష్ణలు కేక్ కట్‌చేసి కూటమి శ్రేణులకు పంచారు. 60మంది రక్తదాతలను అభినందించారు.

పెదపారుపూడి : వెంట్రప్రగడ గ్రామంలోని టీడీపీ కార్యాలయం వద్ద డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పుట్టిన రోజు వేడుకలు టీడీపీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.



వెంట్రప్రగడలో కేక్ కట్ చేస్తున్న రమేష్ చౌదరి

ఘనంగా గణేశ్ నిమజ్జనాలు

నందివాడ, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): వినాయకుడి నవరాత్రుల్లో భాగంగా పోలుకొండ హరిజనవాడలో ఏర్పాటు చేసిన వినాయకుడికి గత ఏడురోజులుగా వివిధ రకాల పూజలు చేశారు. మంగళవారం నిమజ్జనానికి సిద్ధమైన వినాయకుడిని ట్రాక్టర్‌పై ఊరేగించారు. కార్యక్రమంలో వినాయక కమిటీ సభ్యులు మానేపల్లి చందు, కుర్మా నాగరాజు, జక్కుల శ్రీనివాసరావు, నత్త బ్రదర్స్ సుమంత్, సుకేష్ తదితరులు పాల్గొన్నారు.

పోలుకొండలోని చిన్నవంతెన వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడికి మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వినాయక కమిటీ సభ్యుడు తాతినేని వెంకట కృష్ణారావు, వడ్లమూడి సుధాకర్, కోనేరు రవి, నరసింహారావు, గొట్టుముక్కల విశ్వనాథం రాజు వినాయకుడి నవరాత్రులలో భాగంగా మంగళవారం సుమారు 2500 మందికి అన్నసమారాధన చేశారు. వెంకట రామాపురం సెంటర్‌లో ఏర్పాటు చేసిన వినాయకుడికి పూజలు చేశారు. కమిటీ సభ్యులు గోపికృష్ణ, ఏసుబాబు, అట్లూరి లీలా శ్రీనివాస్, కానూరు ధనకృష్ణ, వెంకటేశ్వరరావు, రాంప్రసాద్, గ్రామసర్పంచ్ కాకరాల సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో మంగళవారం సుమారు 600 మందికి అన్నసమారాధన చేశారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



వినాయకుడి ఊరేగింపులో పాల్గొన్న చిన్నారులు

శ్రీకాకుళేశ్వరస్వామి పవిత్రోత్సవాలు నేటి నుంచి

ఘంటసాల, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): శ్రీకాకుళంలోని శ్రీకాకుళేశ్వరస్వామి దేవస్థానంలో ఈనెల 3వ తేదీ బుధవారం నుంచి 6వ తేదీ వరకు పవిత్రోత్సవాలు జరుగుతాయని ఆలయ డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామవర ప్రసాదరావు తెలిపారు. 3వ తేదీ రాత్రి 7.30 నిముషాలకు ప్రత్యేక పూజతో పవిత్రతోత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు. 4వ తేదీన విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, పంచగవ్యారాధన నిర్వహిస్తామని తెలిపారు. 5వ తేదీ ఉదయం 5 గంటలకు విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, అష్టోత్తర శతకలశారాధన, అనంతరం స్వామివార్లకు అష్టోత్తర శత కలశ స్థాపన, హోమాలు జరుగుతాయన్నారు. 6వ తేదీ ఉదయం ప్రత్యేక పూజలు, శాంతి కల్యాణం జరుగుతుందన్నారు. వేదపండితులు అగ్నిహోత్రం భాస్కరాచార్యుల పర్యవేక్షణలో ముక్త్యేవి వెంకట సత్యనారాయణచార్యులు పూజలు జరుపుతారన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు



గుడివాడలో ఎరువుల షాపులో తనిఖీ చేస్తున్న ఎస్.కవిత

గుడివాడ రూరల్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): రైతులందరికీ యూరియా అందేలా కృషి చేస్తున్నట్టు ఏడీఏ ఎస్.కవిత అన్నారు. మంగళవారం ఎరువుల షాపులను ఆమె తనిఖీ చేశారు. గుడివాడ మండలానికి 75 టన్నులు యూరియా మంగళవారం అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు. పీఏసీఎస్‌లు, ఆర్ఎస్‌కేల ద్వారా రైతులకు అందేలా చూస్తున్నామన్నారు. ఎరువుల డీలర్లకు సైతం యూరియా అందజేసినట్లు తెలిపారు. రైతులు అవసరమైన మేరకే యూరియా తీసుకోవాలని కోరారు. డీలర్లు ఎటువంటి అధిక రేట్లకు విక్రయించవద్దని తెలిపారు. అధిక రేట్లకు విక్రయిస్తే లైసెన్సులు రద్దు చేస్తామని తెలిపారు. ఏవో బోలెం అనంత లక్ష్మీ, ఎరువుల షాపుల యజమానులు పాల్గొన్నారు.

పామర్రు : యూరియా కొరత పట్ల రైతులు ఏమాత్రం ఆధైర్యపడాల్సిన అవసరం లేదని, రైతుల అవసరానికి అనుగుణంగా యూరియాను అందుబాటులో ఉంచామని పామర్రు సబ్‌డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకురాలు బి. స్వర్ణలత పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని పలు ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయాధికారి వి.శివనాగరాణితో కలసి ఆకస్మిక తనిఖీలు చేశారు. వీఏఏలు శేఖర్, పవన్, పావని పాల్గొన్నారు.



పామర్రులో తనిఖీచేస్తున్న ఏడీఏ స్వర్ణలత, శివనాగరాణి

గరికపర్రులో హరికృష్ణకు నివాళి

తోట్లవల్లూరు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : రాజ్యసభ సభ్యుడు దివంగత నందమూరి హరికృష్ణ జయంతి వేడుకలను మంగళవారం గరికపర్రులో ఘనంగా నిర్వహించారు. హరికృష్ణ విగ్రహానికి సోదరుడు నందమూరి రామకృష్ణ, కుమార్తె నందమూరి సుహాసిని ముఖ్య అతిథులుగా హాజరై నివాళులర్పించారు. గరికపర్రుతో హరికృష్ణకు ఉన్న అనుబంధాన్ని వారిరువురు గుర్తు చేశారు. రాజ్యసభ సభ్యుడిగా గరికపర్రులో పలు అభివృద్ధి పనులు చేపట్టి ఇక్కడ ప్రజల హృదయాల్లో హరికృష్ణ చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు వీరపనేని శివరామ్‌ప్రసాద్, ప్రధాన కార్యదర్శి వీరంకి పరశురామ్, గ్రామ సర్పంచ్ వీరంకి రమాదేవి, ఎంపీటీసీ సభ్యుడు నర్రా వెంకట అప్పారావు, పీఏసీఎస్ చైర్మన్ గూడపాటి గిరిబాబు, హనుమంతరావు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు : రాజ్యసభ సభ్యుడు దివంగత నందమూరి హరికృష్ణ 69వ జయంతిని కూటమి నాయకుల ఆధ్వర్యంలో వడ్లమన్నాడులో ఘనంగా నిర్వహించారు. టీడీపీ మండల అధ్యక్షుడు కొసరాజు బాపయ్యచౌదరి, జనసేన మండల అధ్యక్షుడు తోట చిన్నారి, వడ్లమన్నాడు పీఏసీఎస్ చైర్మన్ అడపా బాబిలు, కూటమి నాయకులు కలసి కేక్ కట్ చేశారు. అనంతరం దాదాపు 30 మంది జనసేన, టీడీపీ నాయకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా 2000 మందికి వడ్లమన్నాడు పీఏసీఎస్ ఆవరణలో అన్నసమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో గుడ్లవల్లేరు మార్కెట్ కమిటీ చైర్మన్ పొట్లూరి రవికుమార్, తోట ప్రసన్నాంజనేయులు, పాల్గొన్నారు.



గరికపర్రులో హరికృష్ణ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నందమూరి రామకృష్ణ, సుహాసిని

ధ్యానంతోనే మనసు ప్రశాంతం

గుడ్లవల్లేరు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : ధ్యానం చేయడం వల్లే మనసు ప్రశాంతంగా ఉంటుందని బ్రహ్మర్షి జక్క రాఘవరావు పేర్కొన్నారు. గుడ్లవల్లేరులో ఆత్మ విద్యాపిరమిడ్ ధ్యాన మందిరం 4వ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. లక్ష్మణరావు, రాజకుమారి, ప్రసన్న, ప్రసాద్ పాల్గొన్నారు.



బొమ్ములూరులో రైతులకు సూచనలిస్తున్న కవిత

ఎలుకల నివారణ చర్యలు చేపట్టాలి

గుడివాడ రూరల్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): రైతులు కలుపు నివారణ, ఎలుకల నివారణ చర్యలు చేపట్టాలని ఏడీఏ ఎస్.కవిత అన్నారు. మంగళవారం బొమ్ములూరులో పొలం పిలుస్తోంది కార్యక్రమం ఏడీఏ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు కలుపు నివారణ చర్యలు చేపట్టినట్లైతే దుబ్బులు ఎక్కువగా పెరిగి వరి ఎక్కువ సంఖ్యలో పిలకలు చేస్తాయని తెలిపారు. ప్రతీ రైతు కలుపుల నివారణతోపాటు ఎలుకల నివారణ కూడా చేయాలన్నారు. రైతులు పొలంలో ఎప్పటికప్పుడు పరిశీలించి ఎటువంటి మార్పులు జరుగుతున్నా తెలుసుకోవాలన్నారు. చీడపీడలు ఏమైనా ఉన్నట్లైతే గుర్తించి నివారణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో బోలెం అనంతలక్ష్మీ, పాల్గొన్నారు.



చిన్నారి గోపికను అభినందిస్తున్న పాఠశాల డైరెక్టర్ కొమ్మినేని సాంబశివరావు

నృత్య ప్రదర్శనలో విద్యార్థిని ప్రతిభ

గుడివాడ : తమిళనాడులోని అరుణాచలం దేవస్థానంలో అరుణాచలేశ్వరునికి నృత్య నీరాజనం సందర్భంగా ఈ నెల 1వ తేదీన నిర్వహించిన నృత్య ప్రదర్శనలో గుడివాడ విద్యావికాస్ పాఠశాలకు చెందిన నేరెళ్ల గోపిక అన్నపూర్ణ(6వ తరగతి)అద్భుతమైన నృత్య ప్రదర్శనతో "నాట్య మయూరి-2025" అవార్డును సొంతం చేసుకున్నట్లు పాఠశాల డైరెక్టర్ కొమ్మినేని సాంబశివరావు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పాఠశాల ఆవరణలో నాట్యమయూరి అవార్డు గ్రహీత చిన్నారి గోపికను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలు, నృత్యం వంటి వాటినీ తమ పాఠశాలలో ప్రోత్సహిస్తున్నామన్నారు. నాట్యమయూరి అవార్డును అందుకున్న గోపికను పాఠశాల ప్రిన్సిపాల్ చాట్రగడ్డ నాగమల్లేశ్వరరావు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

బంగారు గొలుసు స్వాధీనం

గుడివాడ : స్థానిక టీచర్స్‌కాలనీలో ఆగస్టు 28వ తేదీన రాత్రి బయట నిల్చున్న వ్యక్తి మెడలో నుంచి 8 గ్రాముల బంగారు నానుతాడును దొంగిలించిన కేసులో ముద్దాయి ఏలూరు జిల్లా, లోకుమూడికి చెందిన ఇసనపల్లి అనీల్‌కుమార్‌ను మంగళవారం వన్‌టౌన్ పోలీసులు పట్టుకున్నారు. అతడి వద్ద నుంచి గొలుసును స్వాధీనం చేసుకుని కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు వన్‌టౌన్ సీఐ కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఎస్సై పి.గౌతమ్‌కుమార్ నేతృత్వంలో కేసును ఛేధించడంలో చాకచక్యంగా వ్యవహరించిన కానిస్టేబుళ్లు బి.చక్రవర్తి, టి.వేణుగోపాల్‌లను సీఐ శ్రీనివాస్ అభినందించారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

● డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ హరిబాబు

పామర్రు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : గ్రామీణ ప్రాంతాల్లో మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని సమాజంలో చిన్నమధ్యతరహా పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ) ప్రాజెక్టు డైరెక్టర్ హరిబాబు అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో మంగళవారం ఏఎల్ఈఏపీ, ఆధ్వర్యంలో ఏపీఎంఎస్ఎంఈ పథకం ద్వారా మహిళలను వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దే బిజినెస్ ప్రొవైడర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణా సదస్సులో ముఖ్య అతిధిగా పాల్గొన్న హరిబాబు మాట్లాడుతూ ప్రతి ఇంటి నుంచి ఓమహిళ వ్యాపార వేత్తను తయారు చేసేందుకు సీఎం చంద్రబాబు అమలు చేస్తున్న బిజినెస్ ప్రొవైడర్ల ఎంఎస్ఎంఈ రంగాన్ని బలోపేతం చేయడంలో దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో ఏఎల్ఈఏపీ చైర్‌పర్సన్ కె కనకదుర్గా, డీసీ జనరల్ మేనేజర్ ఆర్ వెంకటరావు , వివిధ బ్యాంకుల మేనేజర్లు, పామర్రు వెలుగు సూపర్‌వైజర్లు, పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ హరిబాబు

బెయిలీ బ్రిడ్జికి మరమ్మతులు చేపట్టాలి

● ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా



బెయిలీ బ్రిడ్జిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కుమార్ రాజా

కూచిపూడి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు విఫలం చెందుతున్నారు. అధికారుల అలసత్వం కారణంగా గ్రామాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే తిష్ట వేస్తున్నాయి. దీనికి తాజా ఉదాహరణ చినముత్తేవిలో మూడు సంవత్సరాల క్రితం నిర్మించిన బెయిలీ బ్రిడ్జి శిథిలావస్థకు చేరింది. ప్లాట్ ఫామ్ రేకులు లేచిపోయి రాకపోకలు సాగించేందుకు ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా బెయిలీ బ్రిడ్జిని గ్రామస్థులతో కలిసి సందర్శించి ప్రజలు పడుతున్న ఇక్కట్లను తెలుసుకున్నారు. వెంటనే అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ప్రజల ఇబ్బందులను ఆర్‌అండ్‌బీ శాఖ అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. విరిగిపోయి పాడైన రేకులను వెంటనే తొలగించాలని ఆదేశించారు. రెండు రోజుల్లో మరమ్మతు పనులు చేపడతామని అధికారులు హామీ ఇచ్చినప్పటికీ నేటి వరకు నెరవేరకపోవటంతో ప్రజలు పెదవి విరుస్తున్నారు.

ఆర్‌అండ్‌బీ రహదారికి మరమ్మతులు

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]

తోట్లవల్లూరు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : తోట్లవల్లూరు-ఉయ్యూరు ఆర్‌అండ్‌బీ రోడ్డులో ప్రయాణీకులకు నరకాన్ని చూపిన గోతుల రోడ్డుని మంగళవారం ప్యాచ్‌వర్కులతో పూడ్చటంతో సురక్షితమైన ప్రయాణానికి మార్గం ఏర్పడింది. గతంలో కూటమి ప్రభుత్వం రూ 40 లక్షలతో ప్యాచ్‌వర్కు కింద చాలా భాగం తారురోడ్డు నిర్మించారు. తోట్లవల్లూరు వైపు 2 కిలోమీటర్ల మేర ప్యాచ్‌వర్కులు చేయకపోవటంతో వర్షాలకు భారీ గోతులు ఏర్పడ్డాయి. ఈ గోతుల వల్ల ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురవటంతో ఆంధ్రజ్యోతి దినపత్రికలో పలుమార్లు ' ఈ రోడ్డులో ప్రయాణం నరకం' శీర్షికలతో వార్తా కథనాలు ప్రచురించటంతో ఆర్‌అండ్‌బీ అధికారులు ప్యాచ్‌వర్కులకు చర్యలు తీసుకున్నారు. తోట్లవల్లూరులో సీసీరోడ్డుకి రూ. 4 కోట్లతో ప్రతిపాదనలు పంపించామని, అయితే గోతులతో ప్రజలు ఇబ్బంది పడుతున్న దృష్ట్యా 2 కిలోమీటర్ల మేర ప్యాచ్‌వర్కులు చేపట్టినట్టు ఆర్‌అండ్‌బీ ఏఈ మల్లిఖార్జునరావు తెలిపారు. గోతులు పూడ్చటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



తోట్లవల్లూరు రోడ్డులో మరమ్మతులకు ముందు 4వ కిలోమీటరు వద్ద భారీ గోతులు



ప్యాచ్‌వర్కుల అనంతరం బాగుపడిన ఆర్‌అండ్‌బీ రహదారి



దేవరపల్లిలో కేన్సర్ నిర్ధారణ పరీక్షలకు వచ్చిన అడ్వాన్స్‌డ్ మొబైల్ డయాగ్నోస్టిక్ యూనిట్ బస్సు వద్ద ప్రజాప్రతినిధులు, వైద్యసిబ్బంది

ముందస్తు పరీక్షలతో కేన్సర్‌ని జయించొచ్చు

తోట్లవల్లూరు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : ముందస్తు పరీక్షలతో క్యాన్సర్‌ని గుర్తించి చికిత్స పొందితే వ్యాధిని జయించవచ్చని డాక్టర్ మాధవి అన్నారు. దేవరపల్లిలో మంగళవారం ఎంపీ వల్లభనేని బాలశౌరి సహకారంతో అడ్వాన్స్‌డ్ మొబైల్ డయాగ్నోస్టిక్ యూనిట్‌లో 84 మంది మహిళలకు కేన్సర్ పరీక్షలు నిర్వహించారు. అనుమానం ఉన్న 15 మందికి స్కానింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మొబైల్ యూనిట్‌లో ఉన్న అధినాతన సౌకర్యాలను డాక్టర్ మాధవి వివరించి మహిళలందరు ఉచితంగా నిర్వహించే కేన్సర్ నిర్ధారణ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ మరీదు వెంకటేశ్వరరావు, కార్యదర్శి రవికుమార్, సీహెచ్‌వో పద్మావతి, ఏఎన్ఎంలు, 104 వాహన సిబ్బంది పాల్గొన్నారు.



బాలనాగమ్మ నాటకంలోని ఓ సన్నివేశం

రంజింపజేసిన బాలనాగమ్మ నాటకం

గుడివాడ, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి) : అంతరించిపోతున్న జానపద పద్య నాటకాన్ని ఆదరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. ముఖ్యంగా పద్య నాటకాల్లో ఆణిముత్యమైన బాలనాగమ్మ లాంటి నాటికలను ప్రదర్శిస్తున్న నాట్యమండలి, నాటకానికి జీవం పోస్తున్న నటులను ప్రభుత్వం ప్రోత్సహించాలి. సోమవారం రాత్రి స్థానిక 35వ వార్డులో రత్నమాల వీధిలో ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి మహోత్సవాల సందర్భంగా రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి సమితి, విజయవాడ వారి సౌజన్యంతో విమల నాట్యమండలి అధ్యక్షురాలు ఎస్.కోటేశ్వరీ సమర్పించు బాలనాగమ్మ పద్యనాటకం ప్రదర్శించారు. ఈ నాటకంలో బాలనాగమ్మగా బి.నాగలక్ష్మీ, సంగుగా బి.విజయరాణి, బాలవర్ధిగా ఎస్.కోటేశ్వరీ, 1వ ఫకీర్‌గా బి.శ్రీనివాస్‌నాయుడు, 2వ ఫకీర్‌గా లోయ రాధాకృష్ణ, తలారి తిప్పడుగా ఈగ నాగేశ్వరరావు, లచ్చి మంజరిగా బి.శోభారాణి నటించారు. బాలనాగమ్మ నాటకం ప్రేక్షకులను కట్టిపడేసింది.

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.ల్లో)
బ్రాయిలర్ బర్డ్	127, 136, 147
చికెన్ విత్ స్కిన్	240
చికెన్ స్కిన్‌లెస్	250

నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 570

శ్రీకాకుళేశ్వరస్వామి పవిత్రోత్సవాలు నేటి నుంచి

ఘంటసాల, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): శ్రీకాకుళంలోని శ్రీకాకుళేశ్వరస్వామి దేవస్థానంలో ఈనెల 3వ తేదీ బుధవారం నుంచి 6వ తేదీ వరకు పవిత్రోత్సవాలు జరుగుతాయని ఆలయ డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామవర ప్రసాదరావు తెలిపారు. 3వ తేదీ రాత్రి 7.30 నిముషాలకు ప్రత్యేక పూజతో పవిత్రోత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు. 4వ తేదీన విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, పంచగవ్యారాధన నిర్వహిస్తామని తెలిపారు. 5వ తేదీ ఉదయం 5 గంటలకు విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, అష్టోత్తర శతకలశారాధన, అనంతరం స్వామివార్లకు అష్టోత్తర శత కలశ స్థాపన, హోమాలు జరుగుతాయన్నారు. 6వ తేదీ ఉదయం ప్రత్యేక పూజలు, శాంతి కల్యాణం జరుగుతుందన్నారు. వేదపండితులు అగ్నిహోత్రం భాస్కరాచార్యుల పర్యవేక్షణలో ముక్త్యేవి వెంకట సత్యనారాయణచార్యులు పూజలు జరుపుతారన్నారు.



నందమూరి హరికృష్ణకు టీడీపీ నేతల ఘననివాళి

అవనిగడ్డ, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): రాజ్యసభ మాజీ సభ్యుడు నందమూరి హరికృష్ణ 69వ జయంతిని అవనిగడ్డలో ఘనంగా నిర్వహించారు. అవనిగడ్డ ప్రధాన సెంటర్‌లో హరికృష్ణ చిత్రపటానికి టీడీపీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దివి మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ నేతలు బండే శ్రీనివాసరావు, పరుచూరి దుర్గా ప్రసాద్, బండే రాఘవ, అడపా శ్రీను, బచ్చు హనుమాన్, మండలి రామ్మోహనరావు, మెగావత్ గోపి, ముళ్లపూడి శ్రీనివాసరావు, కమ్మిలి సుబ్రహ్మణ్యం, చెన్ను గురుమూర్తి, గుడివాక నాగమల్లేశ్వరరావు, ఇమ్మానియేలు పాల్గొన్నారు.

సాతులూరు డీలర్‌పై కేసు

బంటుమిల్లి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో సాతులూరు రేషన్ డీలర్‌పై మంగళవారం అధికారులు శాఖాపరమైన చర్యలు చేపట్టారు. సాతులూరు గ్రామానికి చెందిన డీలర్ బి సుబ్రమణ్యం కొన్ని నెలలుగా నిత్యవసర వస్తువులను లబ్ధిదారులకు అందించకపోవడంతో ప్రజలు అధికారులను ఆశ్రయించారు. తసీల్దార్ కాగిత పూర్ణచంద్రరావు , సివిల్ సప్లై డీటీ నాగమల్లేశ్వరరావు, ఏఎస్‌వో ప్రధాన్, ఆర్ఐ శంకర్ విచారణ చేపట్టారు. స్టాక్‌లో వ్యత్యాసం గుర్తించారు. 42 క్వింటాళ్ల బియ్యం, 404 బ్యాగుల పంచదార దారి మళ్లినట్లు సమాచారం. సమయపాలన పాటించకపోవడం, సక్రమంగా వి ధులు నిర్వహించకపోవడం, లబ్ధిదాలరును ఇబ్బంది పెడుతూ అవకతవలకు పాల్పిడినట్లు గుర్తించి 6ఏ కేసు నమోదు చేశారు.వీఆర్వో గంగాధర్‌కు తాత్కాలిక బాధ్యతలు అప్పగించారు.



వృద్ధుడికి ప్రాథమిక చికిత్స అందిస్తున్న పీహెచ్‌సీ డాక్టర్ పవన్‌కుమార్

స్పృహ తప్పిన వృద్ధుడు

బంటుమిల్లి, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): బంటుమిల్లి బస్టాండ్‌లో ఒక వృద్ధుడు స్పృహతప్పి పడిపోయాడు. స్థా నికులు 108కు ఫోన్ చేసినా సకాలంలో రాలేదు. ముల్లపర్రు గ్రామానికి చెందిన వృద్ధుడిగా గుర్తించారు. బంటుమిల్లి ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పవన్‌కుమార్‌కు సమాచారం ఇవ్వడంతో ఆయన వచ్చి వృద్ధుడిని పరీక్షించి గుండెపోటుగా గుర్తించి ప్రాథమిక వైద్య సేవలు అందించారు. అనంతరం 108 వాహనం రావడండతో మెరుగైన వైద్య సేవల నిమిత్తం మచిలీపట్నం తరలించారు.

పులిగడ్డలో జంగిల్ క్లియరెన్స్

అవనిగడ్డ రూరల్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : పులిగడ్డలో మంగళవారం కూడా జంగిల్ క్లియరెన్స్ నిర్వహించారు. ప్రధాన రహదారికిరువైపులా పెరిగిన ముళ్ల కంపలు, ముళ్లచెట్లు, పిచ్చిమొక్కలను సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ ఆ ధ్వర్యంలో తొలగించారు. విజయ్ మాట్లాడుతూ గత రెండు రోజులుగా ప్రధాన రహదారి వెంబడి నిర్వహించిన జంగిల్ క్లియరెన్స్ పూర్తయిందని తెలిపారు. పంచాయతీ ఉపసర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు, ఈవో బి.అనిత పాల్గొన్నారు.



పాండురంగారావుకు ఎమ్మెల్యే కాగిత పరామర్శ

గూడూరు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల అనారోగ్యానికి గురైన మల్లవోలు గ్రామ టీడీపీ మాజీ అధ్యక్షుడు కూనపురెడ్డి పాండురంగారావును మంగళవారం విజయవాడలోని ఆసుపత్రిలో ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్స్‌తో మాట్లాడి ఆయనకు ధైర్యం చెప్పారు. డీసీ ఛైర్మన్ పోతన స్వామి, చింతకుంట కృష్ణ తదితరులు ఉన్నారు.



బందరు, మల్లవోలు, నాగాయలంకలో రక్తదానం చేస్తున్న జనసైనికులు, పర్యవేక్షిస్తున్న డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్



చల్లపల్లి, కోడూరులో మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న కూటమి నేతలు

ఘనంగా పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు

● విస్తృత సేవా కార్యక్రమాలు ● రక్తదాన శిబిరాలు, వస్త్రదానం, అన్నదానం ● సేవకులకు సత్కారం

మచిలీపట్నం టౌన్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పుట్టిన రోజు వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. తొలుత జనసేన పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ ప్రారంభించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. గరాలదిబ్బకు చెందిన అంద్రాజు యేసుబాబుకు ఎస్ఆర్ఐ చలమలశెట్టి బాలాజీ కృత్రి మ కాలుకు రూ.90 వేలు అందజేశారు. బాధితునికి బండి రామకృష్ణ రూ.50 వేలు విరాళం అందజేశారు. జనసేన నాయకులు బాసా వాసు, కొట్టి వెంకట్రావు, కొరియర్ శ్రీను, మాదివాడ రాము, పినిశెట్టి చాయాదేవి, మోకా చిరంజీవి, కుమారి, ధనలక్ష్మి, రాధికా మాధవి తదితరులు రూ.70 వేలు విరాళం అందజేశారు. గడ్డం రాజు, పెదయాదర సర్పంచ్ గళ్లా తిమోతి, మైత్రి ఫౌండేషన్ అధ్యక్షుడు కేసాని వేణుకుమార్, రిలాక్స్ ప్రసాద్, కోశాధికారి వైవిఎస్ కనకరాజు, అనిల్ పాల్గొన్నారు. రెండో డివిజన్‌లో ఈవన మణిబాబు ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. వీర మహిళ హేమశ్రీ ఆధ్వర్యంలో భోజనం ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. **పెడన** : డిప్యూటీ సీఎం పేరిట పైడమ్మ తల్లి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. అర్బన్ హెల్త్‌సెంటర్‌లోని రోగులకు, నిరుపేదలకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. రామలక్ష్మీ వీవర్స్ కాలనీలోని ఒకే కుటుంబానికి ముగ్గురు వికలాంగులకు బియ్యం, నిత్యావసరాలు అందించారు.

కల్యాణ్ పుట్టిన రోజు వేడుకలు జరిగాయి. 69 మంది సీనియర్ దాతలు రక్తదానం చేశారు. పారిశుధ్య కార్మికులకు వస్త్రదానం చేశారు. సామాజిక కార్యకర్తలను, క్రీడాకారులను, పాత్రికేయులను, 104, 108 సిబ్బందిని సత్కరించారు. అన్నదానం జరిగింది. తహసీల్దార్ సిహెచ్.వీరాంజనేయ ప్రసాద్, భోగాది శివవిష్ణువర్ధన్, భవిరి శంకరనాథ్, కైతేపల్లి అంకాలు, తలశిల వెంకట నరసింహారావు, బండ్రెడ్డి నాగమల్లిఖార్జునరావు, బండ్రెడ్డి మల్లిఖార్జున్, మండలి వెంకట్రామ్, తలశిల స్వర్ణలత, మత్తి వెంకటేశ్వరరావు, గుడివాక శివాజీ, పవన్ అభిమానులు పాల్గొన్నారు. **అవనిగడ్డ రూరల్** : పులిగడ్డలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు మండలి దయాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలి వెంకట్రామ్ కేక్ కట్ చేశారు. 200 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఘంటసాల మార్కెట్ కమిటీ ఛైర్మన్ తోట కనకదుర్గ, రాజనాల వీరబాబు, బచ్చు వెంకటనాథ్ ప్రసాద్ పాల్గొన్నారు. మండలి శివకుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్వీట్లు, పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు.

కేక్ కట్ చేశారు. పూషడపు రత్నగోపాల్, నడకుదుటి జనార్ధన్, సనకా ప్రశాంత్, రావి నాగేశ్వరరావు, కామిశెట్టి శ్రీనివాసరావు, కోసూరి శివాజీ, దిడ్ల జానకి రాంబాబు, కోసూరు నాగమల్లేశ్వరరావు, చందన రంగారావు, బల్లా సీతారామ ప్రసాద్, తోట కృష్ణాంజనేయులు, గోళ్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు. **ఘంటసాల** : డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను కూటమి నేతలు మంగళవారం ఘనంగా జరిపారు. టీడీపీ నేత శ్రీకాకుళేశ్వర స్వామి దేవస్థానంలో పవన్ కళ్యాణ్ పేరిట తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా) ప్రత్యేక పూజలునిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ అత్తలూరి గోపీచంద్, టీడీపీ నేతలు కుంపటి చిట్టిబాబు, శీలం శ్రీనివాసరావు, దాసం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. కరకట్ట వద్ద భారీ కేక్‌ను గ్రామసర్పంచ్ ముప్పనేని రవి ప్రసాద్, జనసేన జిల్లా ఉపాధ్యక్షుడు మత్తి వెంకటేశ్వరరావు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. డీసీ వైస్ ఛైర్మన్ సుగ్గన రాంబాబు, పీఏసీఎస్ అధ్యక్షులు

రావు, సోమిశెట్టి రాఘవ, ఎం.రంజిత్ కుమార్, జి.రాజేంద్ర, అవనిగడ్డ నేతలు రాజనాల వీరబాబు, యాసం చిట్టిబాబు, బచ్చు వెంకటనాథ్ పసాద్, గుడివాక శివరావు, అన్నపరెడ్డి వెంకటస్వామి పాల్గొన్నారు. **అవనిగడ్డ** : ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఘనంగా జరిపారు. ఆంజనేయ స్వామి దేవాలయంలో పవ న్ కల్యాణ్ పేరిట పూజలు నిర్వహించారు. రాయపూడి వేణుగోపాలరావు, జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, దివి మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ రాజనాల వీరబాబుల నేతృత్వంలో జరిగిన వేడుకల్లో మండలి వెంకట్రామ్ కేక్‌కట్ చేశారు. తుంగలవారి

పాలెం పేదలకు చీరలు పంపిణీ చేశారు. వేకనూరులో గ్రామసర్పంచ్ తుంగల శ్రీలక్ష్మీ, తుంగల రాజేష్ నేతృత్వంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎస్‌బీఐ సెంటర్‌లో భారీ కేక్ కట్ చేశారు. అవనిగడ్డ ప్రధాన సెంటర్‌లో టీడీపీ నేతలు కొల్లూరి వెంకటేశ్వరరావు, బండే రాఘవ, అడపా శ్రీను నేతృత్వంలో పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. **కృత్తివెన్ను** : శీతనపల్లి సెంటర్ నందు కేక్ కట్ చేసి, స్వీట్స్ పంచారు. కృత్తివెన్ను, గాంధీనగరం, నీలిపూడి, లక్ష్మీపురం, పడతడిక, చిన గొల్లపాలెం, యండపల్లి తదితర గ్రామాల్లో పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కూటమి నాయకులు, పవన్ కళ్యాన్ అభిమానులు పాల్గొన్నారు.



పవన్ పేరిట శ్రీకాకుళేశ్వరస్వామి ఆలయంలో పూజలు



పులిగడ్డలో వస్త్రదానం ..



ముంజులూరులో కేక్ కట్ చేసి..

జనసేన పార్టీ కౌన్సిలర్ మట్టా శివపావని, పత్తిపాటి జయకృష్ణ, ఊసా వెంకయ్య, నల్లమోతు రఘురామ్, మట్టా నాని, కె. కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఊసా జనార్ధనరావు ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లో కేకు కట్ చేశారు. **బంటుమిల్లి** : మండలంలో పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ముంజులూరులో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. సేవకులను ఘనంగా సన్మానించారు. కూనపరెడ్డి వీరబాబు, కూనపరెడ్డి రాజశేఖర్, కూనపరెడ్డి రామ్‌నాథ్ బేతు సతీష్, బొర్రా కాశీ, ర్యాలీ సత్యనారాయణ, గౌరిశెట్టి నాగరాజు, యడ్లపల్లి రుకేష్, గాజుల నాగబాబు, రవితేజ పాల్గొన్నారు. **గూడూరు** : మల్లవోలు గ్రామంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. మచిలీపట్నం కార్పొరేటర్ పినిశెట్టి చాయాదేవి, డాక్టర్ నల్లమోతు మాధవీలత, పెడన జనసేన కౌన్సిలర్ మట్టా పావని, మచిలీపట్నం మాజీ కౌన్సిలర్ లక్ష్మీ, కూటమి నాయకులు పాల్గొన్నారు. **నాగాయలంక** : ఇండియన్ రెడ్‌క్రాస్ సంస్థ, జనసేన పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నాగాయలంక సెంటర్‌లో పవన్

కోడూరు : పవన్ కల్యాణ్ పుట్టిన రోజు కేక్ మండలి వెంకట్రామ్‌కట్ చేశారు. పేదలకు దుప్పట్లు, వస్త్రాలు పంపిణీ చేశారు. కోడూరు, మందపాకల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. గొల్లపాలెం సెంటర్, రామకృష్ణాపురం, జరుగువానిపాలెం, మందపాకలలో కేక్‌లు కట్ చే శారు. టీడీపీ కార్యాలయం వద్ద బండే శ్రీనివాసరావు ఆధ్వర్యం లో కేక్ ను కట్ చేశారు. దేవనబోయిన వెంకటేశ్వరరావు, మర్రె గంగయ్య, కోట రాంబాబు, యాసం చిట్టిబాబు, కొల్లి చిన్నబాబు, కాగిత రామారావు, కొండవీటి సునీత, జరుగు పోతురాజు, పూతబోయిన సాయిబాబు, అప్పికట్ల రవీంద్ర, కొక్కిలిగడ్డ జాన్ విల్సన్, పూతబోయిన శ్రీనివాసరావు, పిఏసీఎస్ అధ్యక్షులు తోట సాంబయ్య, బొలిశెట్టి విఠల్ రావు, కోట సుబ్బారావు, పూతబోయిన కరుణ కుమార్, రేపల్లె పిచ్చేశ్వరరావు, నీటి సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు. **మోపిదేవి** : పవన్ కల్యాణ్ జన్మదినం సందర్భంగా కూటమి శ్రేణులు సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాన కూడలిలో

తిరుమలశెట్టి రాంబాబు, సుగ్గన పవన్ కుమార్ పాల్గొన్నారు. ఘంటసాలలోని యువీఆర్ గొర్రెపాటి స్కూల్‌లో కేక్‌ను ఘంటసాల ఏఎంసీ ఛైర్మన్ తోట కనకదుర్గ, మత్తి వెంకటేశ్వరరావు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్‌లు బాణావంత్ వెంకటేశ్వరమ్మ, అంకం మారుతిరావు, సిద్ధినేని కుమార్ రాజా, నాగేశ్వరరావు, యార్ల శ్రీకాంత్ పాల్గొన్నారు. **చల్లపల్లి** : లక్ష్మీపురం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కొల్లూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్‌చేశారు. నేత్ర పరీక్షా శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎంపీటీసీ మాలెంపాటి శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ దాసరి సురేష్, ఈవో ఉమామహేశ్వరరావు, సూ దాని నందగోపాల్, చిన్నయికృష్ణ పాల్గొన్నారు. మండల జనసేన ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటరో వెంకట్రామ్ కేక్ కట్‌చేశారు. అడపా రాం బాబు ఆధ్వర్యంలో వస్త్రదానం, అన్నదానం, మహిళలకు చీరలు పంపిణీ చేశారు. చోడగం విమల్‌కృష్ణ, బొందలపా టి వీరబాబు, ఏపి.చంద్రశేఖర

ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

కోడూరు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని నియోజకవర్గ ప్రత్యేకాధికారి పి.సాయిబాబు తెలిపారు. కోడూరు రైతు సేవా కేంద్రం వద్ద పీఏసీఎస్ సెక్రటరీలకు, ప్రైవేట్ ఎరువుల షాపుల యజమానులతో మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మండలంలో మంగళవారం వి.కొత్తపాలెం, విశ్వనాథపల్లి, బడేవారిపాలెం, సాలెంపాలెం, ఉల్లిపాలెం, లింగారెడ్డిపాలెం పీఏసీఎస్‌లకు, కోడూరు గ్రామోర్ సెంటర్‌కు వంద టన్నుల యూరియా వచ్చిందని యూరియా వచ్చిందని, బుధవారం యూరియాను రైతులకు అందించటం జరుగుతుందని తెలిపారు. ఎమ్మార్పీ ధర రూ.266.50 పైసలకు మించి విక్రయించరాదని హెచ్చరించారు. రైతులు సహకరించి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏవో శ్రీధర్, అవనిగడ్డ సీఐ యువకుమార్ పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వరస్వామి సేవలో మంత్రి రవీంద్ర



మోపిదేవి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని మంగళవారం మంత్రి కొల్లు రవీంద్ర దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. నాగపుట్టలో పాలు పోసి స్వామివారిని దర్శించుకుని విశేష పూజలు చేశారు. అర్చక బృందం వేదమంత్రాలతో ఆశీర్వచనం పలికి శేషవస్త్రాలతో సత్కరించారు. పర్యవేక్షకులు బొప్పన సత్యనారాయణ స్వామివారి చిత్రపటం, ప్రసాదాలు మంత్రికి అందించారు.

వెండి ఆభరణాలు సమర్పణ



విజయవాడకు చెందిన జిఎంఎల్.శాస్త్రి - నీలిమ దంపతులు 630 గ్రాముల వెం డి నాగపడగ, తెనాలి మండలం గుడివాడకు చెందిన కె.ప్రవీణ్ 380 గ్రాముల వెండి నాగపడగ వేర్వేరుగా స్వామివారికి సమర్పించారు. మంగళవారం వారు స్వామివారిని దర్శించుకున్నారు. రూ.1.40 లక్షల విలువ చేసే వెండి నాగపడగలను ఆలయ సహాయక ఉద్యోగులు చెన్నకేశవ, కిషోర్‌లకు అందించారు.

విలువలు పెంపొందించే నీతిపద్యాలు బోధించాలి : మండలి



చల్లపల్లి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : విలువలు పెంపొందించేలా పాఠ్య ప్రణాళికలో నీతి పద్యాలు బోధించి పిల్లలతో వల్లెవేయించాలని అసెంబ్లీ ఎథిక్స్ కమిటీ ఛైర్మన్, అవనిగడ్డ ఎమ్మెల్యే డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ ఉపాధ్యాయులకు సూచించారు. చల్లపల్లి విజయా అకాడమీలో తెలుగు భాషాభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన తెలుగు భాషా కోవెల (తెలుగు ల్యాబ్) ప్రత్యేక తరగతి గదిని మంగళవారం బుద్ధప్రసాద్ ప్రారంభించారు. బుద్ధప్రసాద్ మాట్లాడుతూ, భాష నశిస్తే జాతి నశిస్తుందన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తెరగాలన్నారు. కరస్పాండెంట్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ మాట్లాడుతూ, దివిసీమ గాంధీ మండలి వెంకట కృష్ణారావు తెలుగుభాషాభివృద్ధికి ఎనలేని సేవలందించారన్నారు. సభాధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ నాగళ్ల భీమారావు మాట్లాడుతూ, ల్యాబ్‌లో తెలుగుభాషాభివృద్ధికి కృషి చేసిన మహనీయుల చిత్రపటాలు, వివరాలు, తెలుగు సామెతలు, సూక్తులు, పద్యాలు, ఎన్నో మంచి విషయాలను పొందుపరిచినట్లు తెలిపారు. మల్లంపాటి తుషార తెలుగుతల్లి వేషధారణలో అలరించింది. మేరుగు లాలిత్య, అబ్దుల్ అక్సా ఫాతిమా, వెన్న హేనిక తెలుగు పాటలు, పద్యాలు ఆలపించారు. తెలుగు భాషా కోవెల ప్రత్యేక తరగతి గది విశేషంగా ఆకట్టుకుంది. డి.జవహర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఆటో కార్మికుల నిరసన, మానవహారం

చల్లపల్లి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఉపాధి కల్పించాలని కోరుతూ జిల్లా ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం చల్లపల్లిలో ఆటో కార్మికులు నిరసన తెలిపారు. ప్రధాన సెంటర్లో మానవహారం నిర్వహించారు. సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని డీటీ శ్రీలతకు అందజే శారు.యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.పోలినాయుడు మాట్లాడుతూ,రూ.25వేల ఆర్థికసాయం అందించాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ మండల కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా, నర్రా సురేంద్ర, రావుల దావీదు, రత్నగిరి, వెంకటేశ్వరరావు, కృష్ణప్రసాద్, వాసుదేవరావు, భాషి తదితరులు పాల్గొన్నారు.

ముందస్తుగా పురుగుమందులు చల్లొద్దు


బంటుమిల్లి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ముందస్తుగా పురుగు మందులు పిచికారి చేయొద్దని బంటుమిల్లి వ్యవసాయ సహాయ సంచాలకులు ఎన్.రమాదేవి అన్నారు. ముంజులూరు, అర్తమూరు గ్రామాల్లో పొలాలను మంగళవారం పరిశీలించి సూచనలు చేశారు. ఆకుముడత పురుగు ఉన్న ట్లు గమనించారు. ముందస్తుగా పురుగుమందులు పిచికారి చేస్తే దోమ పెరిగే అవకాశం ఉందన్నారు. కాగిత బాలాజీ, కాగిత హనుమంతు, కాగిత రవికుమార్, భూపతి రమేష్, ఆంజనేయులు, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.



పురిటిగడ్డ సొసైటీ ఛైర్మన్‌గా హరనాథ్

చల్లపల్లి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : పురిటిగడ్డ సొసైటీ ఛైర్మన్‌గా పెద్దిబోయిన హరనాథ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. సీఈవో కంఠంనేని నాగేశ్వరరావు, నేతలు పరుచూరి సురేష్, కైతేపల్లి శ్రీనివాసరావు, మాతంగి వేణు, రాజులపాటి జగదీష్, తొట్టెంపూడి రంగారావు, తొట్టెంపూడి రాధాకృష్ణ, కొర్రపాటి వీరసింహుడు, పుట్టి ఏసుకుమార్, భీముడు తదితరులు పాల్గొన్నారు. ఛైర్మన్ హరనాథ్, పర్సన్ యార్లగడ్డ రమేష్‌బాబులను రైతులు, టీడీపీ నేతలు ఘనంగా సన్మానించారు.

గణేష్ లడ్డూ రూ.66 వేలు వేలం



అవనిగడ్డ రూరల్ : రామచంద్రపురంలో గణేష్ లడ్డూ వేలంపాట నిర్వహించారు. కమ్మిలి రామ్మోహనరావు రూ.66 వేలకు లడ్డూను దక్కించుకున్నారు. ఆలయ కమిటీ ప్రతినిధులు ఆయను సత్కరించారు.

పురుగుమందుల షాపుల తనిఖీ

బంటుమిల్లి, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): అర్తమూరులోని కనకరత్న ఎంటర్ ప్రైజెస్ ఎరువులు, పురుగుమందుల షాపును బంటుమిల్లి వ్యవసాయ శాఖ సహాయ సంచాలకు ఎన్ రమాదేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. లోపాలను గుర్తించారు. రూ. 3,82,000 రూపాయల విలువ ఎరువుల అమ్మకాలు ఆపేశారు.



నాచుగుంట పాఠశాల పనుల పరిశీలన

బంటుమిల్లి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): అర్తమూరు పంచాయతీ నాచుగుంట ఎలిమెంటరీ పాఠశాల నిర్మాణ పనులను జిల్లా సమగ్ర శిక్షా అడిషనల్ కోఆర్డినేటర్ ఆర్ కుమిదినీ సింగ్ మంగళవారం పరిశీలించారు. గతంలో నాడు నేడు కార్యక్రమంలో స్కూల్ నిర్మాణ పనులు ప్రారంభించగా నిధులు సరిపడక పనులకు ఆటంకం ఏర్పడింది. ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ చొరవతో 300 సిమెంట్ బస్తాలను ఇప్పించారు. భవన నిర్మాణం పనులు చేపట్టి పూర్తి చేయాలని గ్రామపెద్దలు ఏపీసీ కుముదిని సింగ్‌కు విజ్ఞాపన పత్రం అందజేశారు. విద్యా శాఖ అధికారులు ముబేన్‌బాను, వెంకటేశ్వరరావు భూపతి రమేష్, మహంకాళరావు పాల్గొన్నారు.

మాజేరులో రైతులకు యూరియా పంపిణీ

చల్లపల్లి : మాజేరు సొసైటీకి 20.025 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా అవటంతో మంగళవారం రైతులకు పంపిణీ చేశారు. ఏవో కె.మురళీకృష్ణ పర్యవేక్షణలో ఏఎంసీ ఛైర్మన్ తోట కనకదుర్గ, సొసైటీ ఛైర్‌పర్సన్ తిరుమలశెట్టి బాలనాగేశ్వరరావు చేతులమీదుగా రైతులకు అందజేశారు. సీఈవో ఎస్.ఎస్.చక్రపాణి, పర్సన్‌లు తిరుమలశెట్టి నాగరాజశేఖర్, యార్లగడ్డ శ్రీరామచంద్రమూర్తి, ఏఎంసీ డైరెక్టర్లు జంధ్యం కోటేశ్వరమ్మ, కోలపల్లి శ్రీహర్ష, బండి నాగార్జున, బొర్రా అగ్గిరాముడు, తుమ్మలగుంట గోపాలకృష్ణ పాల్గొన్నారు.